Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 118, పేజీలు - 08
మంగళవారం, జూలై 18, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# చట్టం చుట్టమైంది

## తెలంగాణలో సైలెంట్ అయిపోయింది



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చట్టం పేద ధనిక, స్త్రీ పురుష, కుల మతాల బేధం లేకుండా అందరికీ ఒకేరకంగా పనిచేయాలి. ఇందుకోసం ప్రభుత్వాలు రూపొందించేవే ఈ చట్టాలు. ప్రజల కోసం, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పరిరక్షణ కోసం, శాంతిభద్రత పరిరక్షణకు, అసాంఘిక శక్తుల ఆట కట్టించేందుకు ఇలా అనేక రకాల నేరాల నియంత్రణకు ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అయితే ఈ చట్టాలు దేశవ్యాప్తంగా ఒక రకంగా ఉంటే.. తెలంగాణలో ఒకలా అమలవుతున్నాయి. తెలంగాణలో 2014 నుంచి చట్టాలు రాజకీయ పార్టీలకు చుట్టంలా మారాయి. ఇంకా పచ్చిగా చెప్పాలంటే చట్టం తన పని తాను చేసుకుపోవడం ఎప్పుడో మానేసింది. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీల చెప్పు చేతల్లో నడుస్తోంది. చట్టానికి పాలకులే దిశానిర్దేశం చేస్తున్నారు. ఐనవారికి ఒకలా కానివారికి మరోలా అమలవుతోంది.

### 2009 నుంచే మార్పు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌లో ప్రభుత్వ హయాం నుంచే పోలీసుల్లో మార్పు మొదలైంది. చట్టాలు వాటి పని అవి చేసుకోవడం తగ్గించాయి. తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో నాటి ఆంధ్రా పాలకులు ఉద్యమాన్ని అణచివేసేందుకు నాటి పాలకులు పోలీసులను ప్రయోగించారు. మావోయిస్టులతో చర్చల పేరుతో పిలిపించి తర్వాత కీలక నేతలను ఎన్‌కౌంటర్ చేయించినట్లు కూడా ప్రచారం జరిగింది. ఉద్యమకారులపై అయితే అనేక కేసులు పెట్టారు.

### 2014 నుంచి పూర్తిగా అధికార పార్టీ చేతుల్లోకి

ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడింది. దీంతో చట్టాలు పూర్తిగా అధికార పార్టీకి చుట్టంగా మారాయి. ఓటుకు నోటు కేసు నుంచి మొదలు మొన్నటి టీఎస్‌పీఎస్సీ కేసు వరకు అన్నీ అధికార పార్టీ కనుసన్నల్లోనే విచారణ జరుగుతున్నాయి. అధికార పార్టీకి అనుకూలంగానే పోలీసులు విచారణ చేస్తున్నారు. పోలీసులు స్వేచ్ఛగా పనిచేయడం దాదాపు మర్చిపోయారు.

### అటకెక్కిన ఓటుకు నోటు కేసు

ఓటుకు నోటు కేసు అటకెక్కింది. కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో ట్రాప్ చేయించారు. కానీ తర్వాత దాని విచారణ మందగించింది. వాయిస్ రికార్డులు, డబ్బులు దొరికినా నిరూపించలేదు.

### నయీం కేసు అంతే

ఇక నయీం ఎన్‌కౌంటర్ కేసు కూడా అంతే.. ఎన్‌కౌంటర్ తర్వాత అక్రమాలు బయటకు వస్తాయని, పేదలకు న్యాయం జరుగుతుందని అందరూ భావించారు. కానీ రాజకీయ పార్టీల విమర్శలకే పరిమితమైంది. విచారణ ముందుకు సాగడం లేదు. కాదు కాదు సాగనివ్వడం లేదు.

### ఎమ్మెల్యేల కొనుగోలు

తాజాగా మోయినాబాద్ ఫామ్‌హౌస్‌లో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ ప్రయత్నించిందని ఆరోపించారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ అంశం బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చిచ్చు పెట్టింది. చివరకు కోర్టుల జోక్యంతో విచారణ నిలిచిపోయింది.

### టీఎస్‌పీఎస్సీ కేసు

మొన్నటి టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ కేసు కూడా అంతే విచారణ జరుపుతున్నట్లు కనిపిస్తున్నా అసలు దోషుల మాత్రం ఇప్పటికీ చిక్కలేదు. పరీక్ష రాసినవారిని పట్టుకొచ్చి అరెస్ట్ చేస్తున్నామని పోలీసులు మీడియాకు చెబుతున్నారు. కానీ లీకేజీ దోషులను మాత్రం ఇంత వరకు పట్టుకోలేదు. మరోవైపు మొదట అరెస్ట్ అయిన వారు బెయిల్‌పై బయటకు వస్తున్నారు కూడా. ఇలా చట్టాలు స్వేచ్ఛగా పనిచేయడం మానేసి దశాబ్దం దాటింది. ఇప్పుడు ఇదే ప్రజలకు శాపంగా మారుతోంది.

## 2024 ఎన్నికలకు సమాయత్తం

- ప్రతిపక్షాల మీటింగ్‌కు ధీటుగా ఎన్డీఏ సమావేశం
- మంగళవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన బీజేపీ
- 38 పార్టీల మద్దతు ఉందని పేర్కొన్న బీజేపీ వర్గాలు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో 2024 సార్వత్రిక ఎన్నికల వేడి రాజుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని కంకణం కట్టుకున్న ప్రతిపక్షాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. అదే సమయంలో ప్రతిపక్షాల ఐక్యతా సమావేశానికి ధీటుగా బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే 2019 తర్వాత నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ – ఎన్డీఏ మిత్ర పక్షాలను దూరం చేసుకున్న అధికార 6లో

## ఆదాయం ఆర్జించే శాఖలపై సమీక్ష

- రెవెన్యూ వసూళ్ల పనితీరును సమీక్షించిన సీఎం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆదాయాలను ఆర్జించే వివిధ ప్రభుత్వ శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈ సమీక్ష సమావేశం జరిగింది. జూన్ వరకూ రూ. 7,653.15 కోట్ల జీఎస్టీ పన్నుల వసూళ్లు అయ్యాయని, గత ఏడాదిలో ఇదే సమయానికి 23.74 శాతం జీఎస్టీ వసూళ్ల పెరుగుదల కనిపించిందని అధికారులు సీఎం జగన్ కు వెల్లడించారు.

### జీఎస్టీలో టాప్

ఆదాయాన్ని సమకూర్చే శాఖలపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో పలు కీలక అంశాలు వెల్లడయ్యాయి. 2023%--%24 ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలల్లో వివిధ విభాగాల పని తీరును సమీక్షించిన ముఖ్యమంత్రి టార్గెలను అధిగమించే విషయంలో 6లో

## నేను రెడీ.. నువ్వు రెడీనా.?

- తెలంగాణలో కాక రేపుతున్న పవర్ పాలిటిక్స్
- కేటీఆర్ విసిరిన సవాల్ స్వీకరించిన రేవంత్
- ఎక్కడికి రావాలో చెప్పాలంటూ ప్రతి సవాల్

6లో



## ముగిసిన విపక్ష నేతల సమావేశం




- నేడు మరోసారి భేటీ కావాలని నిర్ణయం

- బీజేపీని ఎదుర్కోవడం ఎలా అన్నదానిపై ప్రధానంగా చర్చ
- 2024 ఎన్నికలే ముఖ్య అజెండా
- పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపైనా చర్చ
- సమావేశానికి హాజరైన జాతీయస్థాయి నేతలు, ముఖ్యమంత్రులు

6లో

## కేసీఆర్‌పై కంప్లైంట్

- సీఎం కేసీఆర్ మీద పోలీసు కంప్లైంట్
- సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున కేసీఆర్ హామీలు
- ఒక్కటి కూడా నెరవేర్చలేదంటూ ఎమ్మెల్యే ఫిర్యాదు



భద్రాచలం (ప్రశ్న న్యూస్) సీఎం కేసీఆర్ పై ఎమ్మెల్యే పొదెం వీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు . అవును మీరు విన్నది నిజమే, ఇచ్చిన హామీల్లో ఇప్పటివరకు ఒక్కదాన్ని కూడా నెరవేర్చకుండా మోసం చేశారంటూ కేసీఆర్ మీద భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు భద్రాచలానికి సీఎం కేసీఆర్ 2015లో మొదటి సారి, 2016లో రెండోసారి, 2022లో మూడోసారి వచ్చారని తెలిపిన పోదెం వీరయ్య వచ్చిన ప్రతీసారి చాలా హామీలు ఇచ్చారని కానీ అందులో ఒక్కటి కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాములవారి ఆలయానికి కేసీఆర్ మొదటిసారి 2015లో కళ్యాణానికి వచ్చినప్పుడు 100 కోట్లతో ఆలయాన్ని 6లో

## చల్లారని మణిపూర్

- మహిళ హత్యతో రాష్ట్ర బంద్
- పెద్ద ఎత్తున నిరసనలు

6లో



## 31 మంది ఎంపీలు ఉండి వైసీపీ సాధించింది ఏమిటి.?

- జులై 20 నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- హైదరాబాదులోని చంద్రబాబు నివాసంలో పార్లమెంటరీ పార్టీ సమావేశం
- టీడీపీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం
- పార్లమెంటులో లేవనెత్తాల్సిన అంశాలపై చర్చ
- వైసీపీ ఎంపీలపై ధ్వజమెత్తిన చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అప్పులు తెచ్చుకోవడంలో ఉన్న శ్రద్ధ రాష్ట్ర హక్కులు సాధించడంలో లేదని తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మండిపడ్డారు. విభజన చట్టం హామీల అమలు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పదేళ్ల రాష్ట్ర విభజన చట్ట కాలపరిమితి మరి 6లో

## వణికిస్తున్న వైరల్ ఫీవర్లు

- తెలంగాణలో వర్షాకాలం ఎఫెక్ట్
- ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు
- రోగులతో నిండిపోతున్న ఆస్పత్రులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వర్షాకాలం వచ్చిందంటే చాలు వర్షాలు తమతో పాటు రోగాలు కూడా తీసుకొస్తుంటాయి. వానలు పడుతున్నాయని ఆనందపడేలోపే జలుబు, జ్వరాలు వచ్చి ఆస్పత్రుల పాలు చేస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో 6లో

## రాజకీయ కుమ్ములాటలకు అతీతంగా వ్యవహరించండి

- కేజ్రీవాల్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (డీఈఆర్సీ) చీఫ్ నియామకానికి సంబంధించిన కేసును సుప్రీంకోర్టు సోమవారం విచారించింది. ఈ సందర్భంగా కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. రెండు ప్రభుత్వాలు కలిసి కూర్చొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించింది. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా రాజకీయ కుమ్ములాటలకు అతీతంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు సూచించింది. ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ 6లో



# మంథనిలో పలు వార్డులను సందర్శన స్వచ్ఛ మంథనియే మా ధ్యేయం

**- చైర్పర్సన్ పుట్ట శైలజ**



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను మంథని మునిసిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సందర్శించారు. సోమవారం ఉదయం 6.30 నుండి 11:30 గంటల వరకు ద్విచక్ర వాహనంపై పట్టణ సందర్శన నిర్వహించారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్, బొక్కలవాగు కట్ట,ఫైర్ స్టేషన్, లైన్ గడ్డలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పరిసరాల పరిశుభ్రత,చెత్త చేదరాల తొలగింపు పనులను పర్యవేక్షించారు. డ్రైనేజీ క్లీనింగ్ పనులను దగ్గరుండి చేపించి, వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్ట వచ్చని అన్నారు. తద్వార సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రజలకు తెలిపారు. 46 ఏళ్ల నిరీక్షణకు మోక్షమెప్పుడు

# నివేశన స్థలాల కేటాయింపులో పాలకుల నిర్లక్ష్యం

**ఇళ్ల స్థలాల భూమి అప్పగించాలని లబ్ధిదారులు డిమాండ్**



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని మండలానికి చెందిన దళితులకు మంజూరు చేసిన భూమిని పట్టాలు ఇవ్వడంలో పాలకుల నిర్లక్ష్యం అధికారుల అలసత్వం కనిపిస్తున్నది. మంథని కి రెండు కిలోమీటర్ల దూరంలో మంథని- కాటారం ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 32 /1,2,3లో కొంత భూమిని ఏ క్లాస్ పూ ర్ గ్రామానికి చెందిన నివేషణ స్థలాలు లేని నిరుపేదలకు మంజూరు చేసింది. దానికి సంబంధించిన పత్రాలను కూడా 1987లో లబ్ధిదారులకు అందజేసింది. అయితే మంజూరు పత్రాలను అందజేసిన ప్రభుత్వం వారికి పట్టాలను అందజేసి పొజిషన్లను చూపించలేదు. దోమకు కేటాయించిన భూమిలో పట్టాలు ఇవ్వాలని పొజిషన్ చూపించాలని నాలుగు దశాబ్దాలుగా దళితులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వారి మొర ఎవరు ఆలకించడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు చేసిన భూమికి తెలంగాణ వచ్చిన తర్వాత కూడా అతి గతి లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ హయాంలో మంజూరు చేసిన పత్రాలకు పాలకులు మారిన పట్టాలు మాత్రం ఇవ్వడం లేదు. ఇది ఆసరాగా చేసుకుని కొంతమంది భూమిని ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, తాము 46 ఏళ్లు ఆశగా ఎదురుచూస్తున్న భూమిని తమకు కేటాయించి పట్టాలు అందజేసి పక్క ఇల్లు మంజూరు చేయాలని ఇక్కడి దళితులు కోరుతున్నారు. ప్రభుత్వాలు మారిన తమ తలరాతలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈ నెల 19న విద్యుత్ వినియోగదారుల సదస్సు

మంథని( ప్రశ్న న్యూస్) విద్యుత్ వినియోగదారులకు సంబంధించి ముత్తారం లోని శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్స్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు టిఎస్ఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం ఏర్పాటు చేసినట్లు చైర్ పర్సన్ సి జి ఆర్ ఎఫ్ వన్ ఎన్ వి వెంకట గోపాల చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపల ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నా హెచు మొత్తంలో గల బిల్లులు కేటగిరీ మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు పురాతపుర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఫిర్యాదులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ముత్తారం, మంథని, కమాన్ పూర్, బేగంపేట, ఏ క్లాస్ పూర్ మండలంలోని టీఎస్ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు.

# కాలభైరవ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ భగాయత్ లో అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు భారాస రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమం లో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు భారాస సీనియర్ నాయకులు ఆకుల మహేందర్, అన్న బాలకృష్ణ, ఈగ సంతోష్ ముదిరాజ్, బొట్టు వెంకట్ ముదిరాజ్, శామీర్ పేట వినోద్ రెడ్డి, సుక్క కిరణ్, బాషపల్లి నిరంజన్ చారి, శ్రీనివాస్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, కాడిగే శేఖర్, నరేందర్ రెడ్డి, మస్తాన్ భాయ్, బాబు, రోబో,సతీష్ చారి, మధు,ఆలయ కమిటీ అధ్యక్షులు కమ్మ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి శామీర్ పెట్ వినోద్ రెడ్డి, కోశాధికారి పుట్లూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ హౌస్ కాలనీలోని చెత్త ను కార్మికులతో తొలగించిన పుట్ట శైలజ



మంథని( ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని పవర్ హౌస్ కాలనీలో చెత్త చెదారాల తొలగింపు సానిటేష్ పరిసరాల పరిశుభ్రత పనులను పర్యవేక్షించి ప్రజలందరూ మన చుట్టూ ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలిఅని ఆమె కోరినారు.నీటి గుంతలతో అపరిశుభ్రంగా ఉంటే అనేక రోగాల బారిన పడతామని దవాఖానాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ అన్నారు ఆమె వెంట వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ కౌన్సిలర్లు గుండ విజయలక్ష్మి పాపారావు వికే రవి శ్రీపతి బానయ్య నక్క దేవేంద్ర శంకర్ కాయితి సమ్మయ్య గర్రెపల్లి సత్యనారాయణ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రశ్న వార్తతో స్పందన

## మంథని బాలుర హాస్టల్ ను సందర్శించిన పుట్ట శైలజ



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలోనీ బాలుర ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ హాస్టల్ ను సోమ వారం మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ సందర్శించారు. భోజనం ఇతర సదుపాయాల గురించి అడిగి తెలుసుకుని విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు విద్యార్థులు చదువుకునే హాస్టల్లో ఇలాంటి పరిస్థితులు ఏమిటి అని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు వార్డెన్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం దర్శించిన ఎమ్మెల్యే రఘునందన్ రావు, కార్పొరేటర్ శ్రావణ్ కుమార్



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి డివిజన్ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయానికి విచ్చేసి చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**- వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు**

**: టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి**

**- శ్రీరంగం నుండి శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ**



తిరుమల (ప్రశ్న న్యూస్) తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈవో ఎ.వి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో, ఇతర ఉన్నతాధికారులు వెంట వచ్చారు. నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు. తదనంతరం శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాదవస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు శ్రీశ్రీశ్రీ పెద్దజీయంగారికి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయంగారికి, టిటిడి తరఫున కార్యనిర్వహణాధికారి ఎవి.ధర్మారెడ్డి గారికి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది. వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజు : టీటీడీ ఈవో ఈ ఉత్సవం అనంతరం ఆలయం వెలుపల ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారని చెప్పారు. అయితే సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహిస్తామన్నారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తక్షణమే

**- టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి..!!**

**- టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ కార్యకర్తలను దొంగలు అని విమర్శించడం సరికాదు అని వెంటనే క్షమాపణ చెప్పాలి లేని లేనియెడల వారిని నర్సాపూర్ నియోజకవర్గంలో ఎక్కడ తిరిగిన కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకుంటారని టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులుగౌడ్అన్నారు.ఆనాడు ఇందిరాగాంధీ పేద రైతులకు లక్షల ఎకరాలు భూమి పంచింది, విద్యుత్ థర్మల్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ. తరువాత రాజశేఖర్ రెడ్డి వ్యవసాయం చేసుకోవడానికి ఉచిత విద్యుత్ ప్రవేశ పెట్టాడని గుర్తుపెట్టుకోవాలి అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సార్లు మీ పైన పోటీ చేసిన సునీత లక్ష్మారెడ్డిని మీ పార్టీలో తీసుకోవడం ఏమంటారు. గత తొమ్మిది 9 సంవత్సరాల కాలంలో నర్సాపూర్ అభివృద్ధి ఏం చేశారు. నర్సాపూర్ అభివృద్ధి మీద మాట్లాడలేని ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ కార్యకర్తలను దొంగ అనడం సిగ్గుచేటు. నర్సాపూర్ దొంగలు నర్సాపూర్ భూ అక్రమాలకు ఇసుక దండ దోచుకుంటుంది టిఆర్ఎస్ నాయకులు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుంది.12 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్న విషయం ఏ సబ్ స్టేషన్ కు వెళ్లినా తెలుస్తుంది తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలిపెట్టిన ఘనుడు కెసిఆర్ రేవంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారు. తెలంగాణలో 90శాతం రైతులు సన్న,చిన్నకారు రైతులే ఉన్నారని, వారి పొలాల్లో సాగుకి 3 గంటల కరెంట్ సరిపోద్ది కాబట్టి రోజులు 8 గంటల కరెంట్ ఇవ్వాలని, దానిద్వారా కరెంట్ దుర్వినియోగం కాదు, పైపెచ్చు ఇంకిపోయిన భూగర్భజలాలు తిరిగి యధావిధిగా స్థాయిలోకి వస్తాయి, రైతుకి, భవిష్యత్ తరాల అన్ని అవసరాలకు ఉపయోగపడతాయని ఎంతో దూరదృష్టితో ఆలోచించి చెప్పారు.కానీ మిడిమిడి జ్ఞానం ఉన్న మీలాంటోళ్లకు అది అర్థం కాక అవాకులు చవాకులు పేలుతున్నారు.. దేశం లోనే మొట్ట మొదటి సారిగా రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్...రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ. రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి మరో సారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కుక్కకు బొక్క దొరికినట్లు అమెరికా లో రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం అని గొప్పలు చెప్పుకోవడం కాదు నాణ్యమైన 8 గంటల విద్యుత్ ఇస్తే సరిపోతుంది అని రేవంత్ రెడ్డి అంటే మా నాయకుడి వాక్యాలను వక్రీకరిస్తు బిఆర్ఎస్ నాయకులు పబ్బం గడపాలని చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా రుస్తుంపేట్ ఎంపీటీసీ అశోక్ నర్సాపూర్ బ్లాకు అధ్యక్షులు రిజ్వాన్ నర్సాపూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ నర్సాపూర్ మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్ నర్సాపూర్ మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్ శివంపేట్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరసింహ చారి సీనియర్ నాయకులు రాధాకృష్ణ రషీద్ శ్రీశైలం యాదవ్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫలహార బండి తొట్టెల ఊరేగింపు



ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ వాసవి నగర్ కాలనీలో వాసవి కన్స్ట్రక్షన్స్ వారి ఆధ్వర్యంలో అమ్మవారి ఫలహార బండి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కృష్ణ యాదవ్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి



చేతన హరీష్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్ గౌడ్,టి ఆర్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయికిరణ్, ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జంట నగరాల్లోనే హైదరాబాదులో అత్యంత వైభవంగా బోనాలు అమ్మవారికి సమర్పించుకుంటారని ఈ సందర్భంగా అమ్మ వారికి తొట్టెల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు, చూడముచ్చటగా ఉంటాయని అమ్మవారి ఆశీర్వాదం ఉంటే అన్నీ ఉన్నట్టేనని అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. వాసవి కన్స్ట్రక్షన్ చైర్మన్ ధనరాజ్ గుప్త మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదం వల్ల అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండయ్య గుప్త, బోనగిరి శ్రీనివాస్ గుప్త, బోనగిరి శ్రవణ్ గుప్త, వాసవి కన్స్ట్రక్షన్స్ కమిటీ సభ్యులు జయమ్మ, నాగుల శ్రీనివాస్, విగ్నేశ్వర రాజు, సంకోజు శేఖర్, చిలుక శ్రీనివాస్, సంపత్ గుప్త, వడ్డూరి శ్రీనివాస్, రఘురాం, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బోనాల జాతరలో పాల్గొన్న మాజీ మేయర్ బొంతు



నాగారం( ప్రశ్న న్యూస్)మేడ్చల్ జిల్లా కీసరమండల్ నాగారంలో సిరిపురం సతీష్ స్వగృహంలో జరిగిన బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్,మాజీ హెచ్ బి కాలనీ కార్పొరేటర్ గోళ్ళూరి అంజయ్య,రాము,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# నేరచరిత రాజకీయాలకు ఫుల్ స్టాప్ ఎప్పుడు

క్రైం పాలిటిక్స్?ను మనదేశంలో తప్ప ఇంకెక్కడా మనం చూడం. ఎందుకంటే ఇక్కడ ఎంత ఎక్కువగా డబ్బుంటే అంత ఎక్కువగా ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత ఉన్నట్లు.నేరాలు చేస్తే ఆ అర్హత ఇంకా పెరిగినట్టుగా ఉంటుంది. అలాంటి వారే ఎమ్మెల్యేలుగా గెలుస్తున్నారు. మంత్రులవుతున్నారు. చివరికి రాష్ట్రాలను కూడా పాలిస్తున్నారు. రౌడీ, గూండా లాంటి బిరుదులు వాళ్ల పదవులకు ఎలాంటి ఆటకం కలిగించవు. గెలుస్తున్న ప్రతి ముగ్గురిలో ఒకరు నేర చరిత్ర కలిగి ఉంటున్నట్టు ఏడీఆర్ సంస్థ రీసెర్చ్?లో వెల్లడయ్యింది. రాజకీయ పార్టీలు కూడా నేర చరిత్ర లేని వారికే టికెట్లు ఇస్తామని చెప్పే ధైర్యం చేయడం లేదు.నేర చరిత్ర ఉన్న రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు దేశానికి పెద్ద ఇబ్బందే. ఇలాంటి వారు అధికారంలో ఉండటం ప్రజాస్వామ్య మూలాలకే పెనుముప్పులాంటిది. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతదేశంలో చట్ట సభలకు నేర చరిత్ర కలిగిన అభ్యర్థులు ఎన్నికయ్యే దౌర్భాగ్య పరిస్థితి నుంచి దేశం ఎప్పుడు బయట పడుతుందో. రాజకీయాల్లో నేరస్తుల ప్రవేశాన్ని కట్టడి చేయడానికి న్యాయ వ్యవస్థ దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తూనే ఉంది. అయినా స్వార్థ సంకుచిత రాజకీయ పార్టీలు ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన అభ్యర్థులకు టికెట్లు కేటాయించడంలో పోటీ పడడం వల్ల చట్ట సభలు ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన సాంఘిక, ఆర్థిక, సామాజిక న్యాయం చేకూరని సంకట స్థితి నెలకొంది. ఎన్నికల కమిషన్, సుప్రీం కోర్ట్ చేసిన హెచ్చరికలను, ఆదేశాలను స్వార్థ రాజకీయ పార్టీలు పెడచెవిన పెట్టడం వల్ల రాజకీయాల్లో అవినీతి, బంధుప్రీతి, కులతత్వం, మతతత్వం, ప్రాంతీయతత్వం వేళ్లూనుకొని పోయింది.దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్న ఎమ్మెల్యేల్లో దాదాపు 44 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్(ఏడీఆర్) నివేదిక వెల్లడించింది. రాష్ట్ర అసెంబ్లీలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారు పోటీ చేసే సమయంలో సమర్పించిన అఫిడవిట్లను పరిశీలించి ఏడీఆర్, నేషనల్ ఎలక్షన్ వాచ్‌లు ఈ వివరాలను వెల్లడించాయి. 22 రాష్ట్ర అసెంబ్లీలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 4,033 మంది ఎంఎల్ఎలకు గాను 4001 మంది ఎమ్మెల్యేలు సమర్పించిన అఫిడవిట్లను పరిశీలించిన అనంతరం ఈ నివేదికను రూపొందించారు. వీరిలో 1,136 మంది అంటే 28 శాతం మంది తమపై హత్య, హత్యాయత్నం, కిడ్నాపింగ్, మహిళలపై నేరాలు లాంటి తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు ప్రకటించింది.కేరళలో మొత్తం 135 మంది ఎమ్మెల్యేలకు గాను.. 95 మందికి నేర చరిత్ర ఉందని, 70 శాతం నేరచరిత ఎమ్మెల్యేలతో ఆ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని నివేదికలు పేర్కొన్నాయి. అలాగే బీహార్‌లోని 242 మంది ఎమ్మెల్యేలలో 161 మంది (67 శాతం), ఢిల్లీలోని 70 మందిలో 44 మంది(63శాతం), మహారాష్ట్రలోని 284 మంది ఎమ్మెల్యేలలో 175 మంది(62 శాతం) తెలంగాణలోని 118 మంది శాసన సభ్యుల్లో 72 మంది(61శాతం), తమిళనాడులో224 మంది ఎమ్మెల్యేలలో 134 మంది(60 శాతం)తమపై క్రిమినల్ కేసులున్నట్లు అఫిడవిట్‌లలో పేర్కొన్నారు. అంతే కాకుండా ఢిల్లీలో 37 మంది (53 శాతం), బీహార్‌లో 122 మంది (50 శాతం) మహారాష్ట్రలో 114 మంది(40 శాతం), జార్ఖండ్‌లో 31మంది(39 శాతం), తెలంగాణలో46 మంది(39శాతం), ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం403 మంది ఎమ్మెల్యేలలో 155 మంది (38శాతం)తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లు వెల్లడించడం గమనార్హం. ఇందులో కూడా 114 మంది ఎంఎల్‌ఎలపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు కూడాఆ వివరాలు వెల్లడించడం గమనార్హం. 1 14 మందిపై అత్యాచారానికి సంబంధించిన కేసులు కూడా ఉన్నట్లు ఈ నివేదికలో తెలిసింది.పార్టీలవారీగా చూస్తే నేరచరిత ఉన్న ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది బీజేపీకి చెందినవారని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ పార్టీకి చెందిన 1,356 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించగా 473 మంది(35శాతం)కి నేరచరిత్ర ఉన్న ట్లు తేలిందని, వారిలో 337(25శాతం) మంది సీరియస్ నేరాల్లో నిందితులుగా ఉన్నట్లు పేర్కొంది. 2, 3 స్థానాల్లో కాంగ్రెస్, డీఎంకే పార్టీలుండగా.. వైఎస్సార్‌సీపీ 6, బీఆర్ఎస్ 8 స్థానాల్లో ఉన్నట్లు వివరించింది. 22వ స్థానంలో మజ్లిస్, 26వ స్థానంలో తెలుగుదేశం పార్టీలున్నాయి.ఈ నివేదిక క్రిమినల్ కేసులే కాకుండా ఎమ్మెల్యేల ఆస్తులను కూడా విశ్లేషించింది. రాష్ట్రాల్లోని ఎమ్మెల్యే తలసరి సగటు ఆస్తి రూ.13.63 కోట్లుగా ఉందని పేర్కొంది. అయితే క్రిమినల్ కేసులున్న వారి ఆస్తులు కేసులు లేని వారి సగటు ఆస్తులకన్నా ఎక్కు ఉండడం విశేషం. క్రిమినల్ కేసులు లేని ఎమ్మెల్యేల సగటు ఆస్తి రూ.11.45 కోట్లుగా ఉండగా , కేసులున్న వారి సగటు ఆస్తి రూ.16.36 కోట్లుగా ఉంది. ఇదిలా ఉండగా..కర్ణాటక ఎమ్మెల్యేల సగటు ఆస్తుల విలువ రూ.64.39 కోట్లతో అగ్రస్థానంలో ఉండగా.. రూ.28.24 కోట్ల సగటు ఆస్తులతో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో, రూ.23.51 కోట్లతో మహారాష్ట్ర మూడో స్థానంలో ఉంది.

కాగా అతితక్కువ ఆస్తుల విషయంలో రూ.1.54 కోట్లతో త్రిపుర మొదటి స్థానంలో ఉండగా, రూ.2.80 కోట్లతో పశ్చిమ బెంగాల్, రూ.3.15 కోట్లతో కేరళ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. కాగా మొత్తం 4001 మంది ఎమ్మెల్యేల్లో రూ.100 కోట్లకు పైగా ఆస్తులున్న వారు 88 శాతం ఉండడం విశేషం. ఈ విషయంలో కర్నాటక 32 మందితో అగ్రస్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది.

తెలంగాణ కింది నుంచి మూడో స్థానంలో ఉంది. బిలియనీర్లలో అత్యధికులు కాంగ్రెస్(33 మంది) ఉండగా.. వైసీపీ 8 మందితో మూడో స్థానంలో ఉంది. ఎమ్మెల్యేల్లో అత్యంత ధనికుడిగా కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ (రూ.1,413 కోట్లు) ఉన్నారు

# వార్డుల్లో సభా నిర్వహానేది

**-కౌన్సిలర్**

**బేతంచెర్ల** పట్టణంలోని వార్డుల్లో సభా నిర్వాహానేదని 6 వార్డు కౌన్సిలర్ పి. ఆది లక్ష్మి స్పందన లో ఫిర్యాదు చేశారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి పక్ష టీడీపీకి చెందిన కౌన్సిలర్స్ ఆది లక్ష్మి, అంజి లు మాట్లాడుతూ తమ వార్డుల్లో అభివృద్ధి పనులు కుంటుపడ్డయాని,ప్రభుత్వం నిష్పక్షపాత వైఖరితో వ్యవరించి 73,74 రాజ్యాంగం ప్రకారం అభివృద్ధి పై సీత కన్ను తగదని,అలాగే మున్సిపల్ చట్టం 1965 ప్రకారం వార్డుల్లో సభలను నిర్వహిస్తూ,ప్రజా సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేంకటేశ్వర రెడ్డి, మురళీ కృష్ణ, హనుమంతు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**వెంకటగిరి** ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుపతి జిల్లాలోని వెంకటగిరి నుండి 2023-24 సం. కు గాను రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు వరుసగా ఐదవసారి వైఎస్ఆర్ నేతన్న నేస్తం నగదును కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేయనున్న నేపథ్యంలో సిఎం పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించి సిఎం పర్యటనకు ఏర్పాట్లు సకాలంలో పగడ్బందీగ పూర్తి చేయాలని అన్నారు. సోమవారం సాయంత్రం ఈ నెల 21 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించ నున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ పర్యటించి పలు సూచనలు చేశారు. గౌ ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే వాహనాల పార్కింగ్ కొరకు ఊరి బయట ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం పబ్లిక్ మీటింగ్ ప్రదేశాన్ని పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పోలీస్ అధికారులు బందోబస్తు నిర్వహణ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విశ్వోదయ గ్రౌండ్ హెలిప్యాడ్ ఏర్పాట్లు పరిశీలించి లైన్ అప్, బ్యారికాడింగ్ తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు.అనంతరం తిరుపతి ఎంపీ గురుమూర్తి, రాష్ట్ర కమ్యూనిటీ బోర్డు చైర్మన్ రాంకుమార్ వారితో కలిసి ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో ఏర్పాట్లపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఎస్డిసి లు శ్రీనివాసులు, తాశిల్దార్ పద్మావతి, ఎంపిడిఓ విజయలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ వెంకటరామయ్య , ఇరిగేషన్ సి ఇ వెంకట రమణ, ఈ ఈ రాధా కృష్ణ, ఆర్ అండ్ బి అధికారులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ఆణివార ఆస్థానం

**- వార్షిక లెక్కలు ప్రారంభించిన రోజా టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి**
**- శ్రీరంగం నుండి శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ**



**తిరుమల** తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం సాలకట్ల ఆణివార ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈవో ఎ.వి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు బంగారువాకిలి ముందు గల ఘంటా మండపంలో సర్వభూపాల వాహనంలో ఉభయదేవేరులతో కూడిన శ్రీ మలయప్పస్వామివారు గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేపు చేశారు. మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షుడైన శ్రీ విష్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపు చేశారు. అనంతరం ఆనందనిలయంలోని మూలవిరాట్టుకు, బంగారువాకిలి వద్ద ఆస్థానంలో వేంచేపు చేసిన ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు, ప్రసాదాలు నివేదించారు.అనంతరం శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకొని మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా విచ్చేశారు. శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో, ఇతర ఉన్నతాధికారులు వెంట వచ్చారు. నాలుగు పట్టు వస్త్రాలను మూలవిరాట్టుకు అలంకరించారు. మిగిలిన రెండు వస్త్రాలలో ఒకటి మలయప్పస్వామివారికి, మరొకటి విష్వక్సేనులవారికి అలంకరించారు. తదనంతరం శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు తమ తలకు శ్రీవారి పాదవస్త్రంతో "పరివట్టం"(చిన్న పట్టుగుడ్డ) కట్టుకొని స్వామివారి ద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి 'నిత్యైశ్వర్యోభవ' అని స్వామివారిని ఆశీర్వదించారు. ఆ తరువాత అర్చకులు శ్రీశ్రీశ్రీ పెద్దజీయంగారికి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయంగారికి, టిటిడి తరఫున కార్యనిర్వహణాధికారి శ్రీ ఎవి.ధర్మారెడ్డి గారికి 'లచ్చన' అను తాళపు చెవి గుత్తిని వరుస క్రమంలో కుడిచేతికి తగిలించారు. హారతి, చందనం, తాంబూలం, తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం ఆ తాళపు చెవి గుత్తిని శ్రీవారి పాదాల చెంత ఉంచడంతో ఆణివార ఆస్థానం ముగిసింది

# సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమన



**తిరుపతి** తిరుపతి నగరంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, ఇన్నర్ రోడ్లను, కాలువలను ఆధునికరిస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరంలోని 41వ డివిజన్ వరదరాజ నగర్లో రెండు సిసి రోడ్లను తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ గత పది రోజులుగా నిత్యం తిరుపతి నగరంలో అంతర్గత రహదారులను ఆధునికరించి, కొత్తగా సిసి రోడ్లుగా ప్రారంభించడం జరుగుతున్నదన్నారు. 41వ డివిజన్ వరదరాజ నగర్లో సోమవారం 40 లక్షలతో నిర్మించిన రెండు సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని, త్వరలో మరికొన్ని రహదారులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. తిరుపతి నగరంలో ప్రజాభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన అన్ని చర్యలను కౌన్సిల్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంట్టున్నట్లు మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత వివరించారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి, డివిజన్ అధ్యక్షులు రాజేష్, ఎస్.ఈ మోహన్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, డిఈ గోమతి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్

**కోరుట్ల** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రైతులకు ఉచిత కరెంటు తోపాటు పెట్టుబడి కొరకు పదివేల రూపాయలు రైతు బీమా ప్రవేశపెట్టి ఆదుకుంటున్న వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అనిబీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్. కల్వకుంట్ల సంజయ్ అన్నారు.. నియోజకవర్గం లోనిఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జరిగిన రైతు సదస్సులో ముఖ్య అతిథిగాబీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడుడాక్టర్. కల్వకుంట్ల సంజయ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఐదు దశాబ్దాల పాలనలో వ్యవసాయాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి, రైతులను గోసపెట్టిన కాంగ్రెస్ పార్టీ., ఇప్పటికీ అదే పనిచేస్తున్నదని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిస్సిగ్గుగా, నిర్లజ్జగా మాట్లాడిన మాటలు వ్యవసాయంపై కాంగ్రెస్ నేతల అవగాహన లేమికి నిదర్శనమని మండిపడ్డారు.. ఐదు దశాబ్దాలపాటు కాంగ్రెస్ పార్టీ కరెంటు, ఎరువులు, నీళ్లు ఇవ్వకుండా, ప్రాజెక్టులు కట్టకుండా, చెరువులు బాగుచేయకుండా వ్యవసాయాన్ని అధోగతి పాలు చేసి, రైతన్నల ఆత్మహత్యలకు కారణమైందని ధ్వజమెత్తారు. ఇప్పుడిప్పుడే కుదటపడుతున్న తెలంగాణ రైతుల కడుపులు కొట్టేవిధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని అన్నారు.. రైతులకు మూడు గంటల కరెంట్ చాలన్న వ్యాఖ్యలపై రైతులకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరెంటు పరిస్థితులపై రైతులు గుండెలపై చేతులు వేసుకొని ఆత్మపరిశీల చేసుకోవాలని కోరారు. ఆరు గంటలపాటు కరెంట్ ఇస్తానన్న కాంగ్రెస్, ఏనాడైనా మూడుగంటల పాటైనా ఇచ్చిందా? అని ప్రశ్నించారు. నాడు నాట్లు వేసే కాలం వచ్చిందంటే ఎరువుల దుకాణాల ముందు చెప్పుల వరుసలు, విత్తనాల దుకాణాల ముందు క్యూలైన్లు ఉండేవి కావా అని ప్రశ్నించారు. ఎండకాలం వచ్చిందంటే ఎండిన పంటలు, సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు నిత్యకృత్యమయ్యేవని 2014 తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఒకవైపు సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేస్తూనే.. మరోవైపు రైతుబంధు వంటి విప్లవాత్మక పథకాలు అమలు చేశామని డాక్టర్ సంజయ్ వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. సంజయ్ తోపాటు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చీటి వెంకటరావు, ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్, జెడ్పిటిసి భారతి రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, మండల రైతు అధ్యక్షులు సుగుణాకర్ రావు,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,ఇబ్రహీంపట్నం సర్పంచ్ నేమురి లత సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం మండల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే చిన్న రాష్ట్రాల ద్వారనే సాధ్యం

**- హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ జి.యతి రాజులు**




**హైదరాబాద్** ;భారత దేశ ప్రగతికి అభివృద్ధికి పరిపాలన సౌలభంగా చిన్న రాష్ట్రాలతోనే సాధ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారతదేశంలోన పెద్ద రాష్ట్రాలయిన ఉత్తర్ ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు వాటి రాజకీయబలంతో దేశంలోని వనరులను ఎక్కువ భాగం వినియోగించుకోచున్నవిసహాయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసారు. బాషాప్రయుక్త రాస్త్రాలనుంచి పరిపాలన సౌలభ్య రాష్ట్రాల ముందుకు మార్గం అనే అంశం పై హైదరాబాద్ లో సెమినార్ జరిగింది. ఈ సెమినార్ లో హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ జి యతి రాజులు, డాక్టర్ సంజీవ్ చోప్రా రిటైర్డ్ ఐఏఎస్, రాయలసీమ విమోచన సమితి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కేకే గోయల్ రిటైర్డ్ ఐఏఎస్, బిపి ఆచార్య రిటైర్డ్ ఐఏఎస్, సంతోష్ మెహర రిటైర్డ్ ఐఏఇస్, సంఘటిత సమితి



బొజ్జ దశరథ రామ్ రెడ్డి, నాచప్ప ల్యాండ్ కర్ణాటక బొంగు ప్రసాద్, కమలేష్ జా ఫెడరేషన్ ఫర్ న్యూ స్టేట్స్ న్యూఢిల్లీ ,జ్యోతి సేతివ, రాకేష్ విశ్వకర్మ ప్రెసిడెంట్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జస్టిస్ జి యతి రాజులు కీలకోపన్యాసం చేస్తూ పెద్ద రాష్ట్రాల పెత్తనం దేశం మీద బాగా కనబడుతుందన్నారు. ప్రాంతీయ అసమానతలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని, రాష్ట్రాల ప్రజల సంఖ్యతో ఈ ఆసమానతలు పెరిగిపోతున్నాయన్నారు.రాష్ట్రాల విభజన వలన తెలంగాణ, ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాలు ఎంతో గొప్ప అభివృద్ధి సాదించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. చిన్న రాష్ట్రాల వలన మేలు జరుగతామే కాకుండా మంచి పరిచయం, అత్యంత ప్రజాస్వాంబిక విలువలు కలిగి ఉండటం, మంచి పరిపాలన ప్రాంతీయ అసమానతలు రూపుమాపి పోతాయన్నారు. వెంటనే భారతదేశంలో మరో 19 రాష్ట్రాలు చేయాలని దాంట్లో 47 రాష్ట్రాల్లో ఆరు కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్వతోముకాభివృద్ధి చెందుతాయన్నారు. తెలంగాణ, చత్తీస్గడ్ రాష్ట్రాలు విభజన తర్వాత ఎంతో ఆర్థిక అభివృద్ధి అన్ని రంగాలలో ఎంతో చూపించడం అందరికీ తెలిసిన విషయమే నన్నారు.ఈ కార్యక్రమం లో నిర్వాహకులు మెట్ట రామారావు ఐ ఐ ఆర్ ఎస్ రిటైర్డ్, ఆళ్ల రామకృష్ణ చీఫ్ ఇంజనీర్ రిటైర్, నగేష్ భూషణ్ సోషల్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు

# గంజాయి నిందితులపై పీడీ యాక్టు

**మదనపల్లె** గంజాయి, ఎన్డిపిఎస్ కేసుల్లో నిందితులుగా ఉన్న వారి పై సస్పెక్ట్, రౌడీషీట్ తెరవాలని సబ్ డివిజన్లోని పోలీసు అధికారులను డిఎస్పీ కేశప్ప ఆదేశించారు.అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, ఫోక్సో యాక్ట్, ఔఆఖఆ, నాటుసారా వంటి కేసుల్లో నిందితులుగా ఉన్న వారి పై రౌడీషీట్ తెరవాలని ఆదేశించారు. రోడ్డు భద్రత పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.

# కురబలకు ఎన్నికల్లో సీట్లు ఇవ్వాలి

**మదనపల్లె** రానున్న ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే కురబ కులస్థులకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తుందో ఆ పార్టీకి తమ కురబలు మద్దతు ఇస్తారని రిటైర్డ్ జడ్జి, బిసి కమిషన్ సభ్యులు క్రిష్ణప్ప తెలిపారు. నేడు మదనపల్లె పట్టణంలోని ఓ ప్రయివేటు కళ్యాణ మండపంలో కురబ కుల సంఘాల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో నాయకులు ఆంజనేయులు, జయప్ప, ఆదినారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురబ కులస్థులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ అయితే తమ కులస్థులకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు కేటాయిస్తుందో ఆ పార్టీకి తమ కురబలు అందరూ కలిసి కట్టుగా గెలిపించడం జరుగుతుందని అన్నారు.

# కాలువలోగల్లంతయిన వ్యక్తి గాసుల రత్న భాస్కర్

**ఏలూరు** పెదపులిపాక లో కాలువలో గల్లంతు అయిన వ్యక్తి గాజుల రత్న భాస్కర్ గా పోలీసులు గుర్తించారు. ఆదివారం మచిలీపట్నం లో టీడీపీ మీటింగ్ కి అయన వెళ్లారు. సాయంత్రం భార్యకి ఫోన్ చేసి బంటుమిల్లి వెళుతున్న అని చెప్పారు. బంటుమిల్లిలో 6 నెలల క్రితం లక్ష్మి హాసిని కోల్డ్ స్టోరేజ్ అయన ప్రారంభించారు.

రూటు మార్చి విజయవాడ కరకట్ట పై రావడం పై పలు అనుమానాలు వస్తున్నాయి. ఘటన స్థలాన్ని డి.ఎస్.పి జయ సూర్య పరిశీలించారు. డిఎస్పీ మాట్లాడుతూ ప్రమాద గల కారణాలపై విచారిస్తున్నాం. బంటుమిల్లి వెళ్తానని చెప్పి విజయవాడ రావటంపై అనుమానాలు వున్నాయి. కారులో ఉన్న డాక్యుమెంట్స్ సేకరించం. మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుంది. విచారణ జరిపి పూర్తి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

# అమ్మా నీ దర్శనం అపురూపం

# రంగు రంగుల గాజులతో ఎల్లమ్మ అలంకరణ

## భక్తులను చల్లగా కాపాడు తల్లి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం ఆషాడ మాసం చివరి రోజున రేణుక ఎల్లమ్మ దేవిని రంగురంగుల గాజులతో సుందరంగా విశేష అలంకరణ చేయగా మాత రేణుక తల్లి భక్తులకు దర్శనమిచ్చింది. ఆలయ పురోహితులు చల్లూరి సాగరిక కృష్ణశర్మల వేద మంత్రముల మధ్య అభిషేకం అర్చన ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుండే మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బోనాల చివరి రోజున శివసత్తు అంజలి బోనం ఎత్తుకొని చేసిన నృత్యం అందరినీ ఆకట్టుకుంది. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన కొడిపల్లి మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, కండక్టర్ శాఖయ్యను ఆలయం పక్షాన శాలువాలతో ఘనంగా సన్మానించారు. వాడు ఈ పంటలతో గ్రామం అంతా సుభిక్షంగా ఉండాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఉమా రాజ గౌడ్,ఎంపిటిసి అరుణా కృష్ణా గౌడ్, ఉప సర్పంచ్ చెన్నయ్య, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్న గారి శేఖర్, వడ్ల ప్రభాకర్, జూలకంటి సంగమేశ్వర్, సొసైటీ చైర్మన్ నాగూర్ మనోహర్, మాజీఉపసర్పంచ్లువైకృష్ణ, చిన్నరాములు ,సంజీవరావు, నాగేందర్, వనమాల అనిల్, గ్యాస్ కృష్ణ, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, రామా గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శివకుమార్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, కిరణ్ గౌడ్, దుర్గా ప్రసాద్ గౌడ్, పాపగౌడ్, పోతగౌడ్, సారా సుదర్శన్, పట్లూరి నర్సింలు, పాంద్ర వెంకటేశం, రాజిరెడ్డి, ముత్యం రఘు, రాజేందర్ గౌడ్, భాస్కర్, వనమాల శ్రీధర్, సృజన్, మల్లేష్, లంబాడి శ్రీను, రాయగిరి, నాగరాజు, నాగయ్య, కృష్ణమూర్తి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన సందర్భంగా రక్తదానం శిబిరం



వెంకటాపురం(ప్రశ్న న్యూస్ ) చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చిడెం సాయి తేజ చేయూత ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు పుట్టినరోజు సందర్భంగా వెంకటాపురం మండలంలోని మహాలక్ష్మి గుడి పెరికవాడలో ఏటూర్ నాగారం ప్రభుత్వ ఆసుపత్రి సిఎచ్ సి చే



రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అత్యవసర సమయల్లో కొన్ని వందలమందికి రక్తం అందిచిన చేయూత ఫౌండేషన్ సేవలను మరువలేనివి ఇలాగే మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరారు. రక్తదాన శిబిరం జయప్రదం చేసిన మహాలక్ష్మి గుడి పెరిక వాడ యూత్ అందరికీ సంస్థ అధ్యక్షుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు, సొసైటీ డైరెక్టర్ పల్నాటి ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పొన్ను స్వామి ప్రొప్రైటర్ పల్నాటి కిషోర్,ఉప సర్పంచ్ ధనలక్ష్మి, వార్డు నెంబర్ బత్తుల రేణుక ,చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, బత్తుల రేణుక, చిడెం సాయి తేజ, చిట్టెం టాకయ్య, చిట్టెం సాయి,చిట్టెం మురళి కృష్ణ, అనపర్తి సర్వేశ్వరరావు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మల్లికాంబ మెడికల్ ఆఫీసర్ మౌనిక ఏఎన్ఎం సిబ్బంది త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప

# : జూలూరు తిరుపతి గుప్త



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ప్రతినెల అమావాస్య రోజున ప్రేమనగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కన్యకా పరమేశ్వరి మాత ఆశీర్వాదంతో ఉన్నదాంట్లో పదిమందికి సేవ చేయాలన్న ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని జూలూరు తిరుపతి గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా రవీందర్, కూన అంజయ్య, ఆకుల రమేష్, గట్టు భాస్కర్, రవీందర్, సంతోష్, జిల్లా హరిబాబు, శరణ్య, వెంకటేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు వేదిక సమావేశం

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) నాడు సమైక్య పాలనలో వ్యవసాయం దండగన్న చంద్రబాబు నెడు రైతులకు మూడు గంటల కరెంట్ చాలని మాట్లాడుతున్న పిసిసి ప్రెసిడెంట్ రెవంత్ రెడ్డి చంద్రబాబుకు వారసుడని రైతు కంటక కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో బొంద పెట్టాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రైతులకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం అంతర్గాం మండలం సోమనపల్లి రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతువేదికలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 60 ఏళ్ల కాలంలో తెలంగాణను పాలించిన పార్టీలుగానీ, నాయకులుగానీ ఎవరు కూడా రైతు సంక్షేమం పట్ల ఆలోచన చేయలేదన్నారు. నాడు కరెంటు అడిగినందుకు రైతులను కాల్చి చంపించిన చంద్రబాబు వ్యవసాయం దండగన్నాడని, ఆ చంద్రబాబు వారసుడు రేవంత్ రెడ్డి నేడు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అక్కర్లేదు, మూడు గంటలు చాలంటున్నాడని అన కాంగ్రెస్ పాలనలో కరెంటు లేదు, నీళ్లు లేవు, ఎరువులు లేవని, ఎమ్మార్వో ఆఫీసుల్లో, పోలీస్ స్టేషన్లలో ఎరువులనుంచి అమ్మిస్తే, రైతులు రోజుల తరబడి లైన్లో ఉండి పడిగాపులు కాసిన పరిస్థితిని గుర్తు తెచ్చుకోవాలన్నారు . ఎప్పుడొస్తుందో తెలియని కరెంటు కోసం రైతులు రాత్రులు పొలాల దగ్గర పడుకునే వారని, పాములు, తేలు కాట్లకు, కరెంటు షాక్ కు గురై చనిపోయిన సందర్భాలను చూసామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత కరెంటుతో రైతులు పంట పొలాల దగ్గర అర్ధరాత్రి పడుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబం దిక్కులేనిది కాకూడదనే ఉద్దేశంతో 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ను రైతు బీమాగా అందిస్తోంది తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనన్నారు. 2018 నుండి ఈ క్లస్టర్ పరిధిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన 33 మంది రైతులకు కోటి 65 లక్షల రూపాయలు రైతు బీమాగా అందించడం జరిగిందన్నారు ఈ సమావేశంలో జడ్పీటీసీ,వైస్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు , మండల కో ఆప్షన్ సభ్యులు , సర్పంచ్లు , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , నాయకలు , బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో మాధవరం,

# హ్యాట్రిక్తో మళ్లీ వస్తానని మొక్కు ఎంకేఆర్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) నిత్యం ప్రజలతో బిజీ బిజీ షెడ్యూల్తో బిజీగా ఉండే కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.కాస్త సమయందొరకడంతో శ్రీశైల మల్లికార్జున భ్రమరాంబికా స్వామి వారి ఆలయం లో సన్నిహితులతో కలిసి దర్శనం చేసుకున్నారు. కూకట్పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి సమస్యలు లేని నియోజకవర్గంగాతీర్చిదిద్దాలనే కోరికను ఎటువంటి ఆటంకులు లేకుండా ముందుకుదుసుకుపో వాలని శ్రీ మల్లికార్జున భ్రమరాంబికా దేవి ని బలంగా కోరుకున్నారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.అలాగే ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలు కల్గి ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని మల్లన్నని ప్రత్యేకంగా కోరుకున్నట్లు సమాచారం.గత రెండు పర్యాయాలు కూకట్పల్లి నియోజకవర్గం నుంచి గెలుపొందిన శాసనసభ్యులు ఎంకేఆర్, ఈసారి ప్రజలు సమస్యలు వీలైనంత వరకు పరిష్కరిస్తూఅభివృద్ధి బాటలో నడుస్తూ, అదిగాక (జాతీయ విపత్తులో) కరోన సమయంలో ఎమ్మెల్యే ప్రజలకు చేసిన సేవలు కాలనీవర్చువల్ సమావేశాల్లో సమస్యలు అడిగి తెలుసుకోవడమే కాకుండా వేంటనే ఇబ్బందులు తొలగించారు. అలాగే నియోజకవర్గంలో కరోనా వైరస్ వల్ల ప్రజలు ఎదుర్కొన్న కరోనా టీకాలు,నిత్యావసర వస్తువుల విషయంలో కూడా ప్రజలకు లెక్కకు మించిన టన్నుల నిత్యావసర సరుకులుఅన్ని డివిజన్లలో పంపిణీ చేసి ఆపత్తు సమయంలో ప్రజలను అందుకున్న నాయకుడిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. వ్యక్తిగత నిధులతో ప్రజలకు చేసిన సేవలు ఎవరు మరచిపా రని పలు సందర్భాల్లో ఎమ్మెల్యే మాధవరంకృష్ణారావు పేర్కొన్న విషయం విదితమే.అందుకే ఎమ్మెల్యే కి కూకుట్పల్లి నియోజకవర్గం ప్రజలపైన ఎంతో నమ్మకం ఉందని, ఈసారి బంపర్ మెజారిటీతో ఓటర్లు గేలిపిస్తారన్న విశ్వాసంతో ఉన్నారు.రాబోయేసార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి హ్యాట్రిక్ తో శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబికా స్వామి దర్శనం పునః దర్శించుకుంటానని సన్ని హితులతో పంచుకున్నట్ల సమాచారం.

# పైప్ లైన్ ధ్వంసం చేశారు

# చర్యలు తీసుకోండి సారూ

## - ఆర్డీఓకు పేద రైతు విజ్ఞప్తి



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) పైప్ లైన్ ధ్వంసం చేశారు చర్యలు తీసుకోండి సారూ అంటూ సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఓ రైతు ఆర్డీఓకు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తొణుకుమాల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 119/7 లో 3.55 ఎకరాల పొలంలో జాభ, మామిడి అంతర పంటగా నువ్వులు పండిస్తున్నానని, తన పక్కనే రమేష్ రెడ్డి అనే రైతు చెరువులో గ్రావెల్ తోలే క్రమంలో పైప్ లైన్ ధ్వంసమైందన్నారు. చెట్లు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే రమేష్ రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన ఆర్డీఓ చిల్లకూరు తహశీల్దార్ తో చరవాణిలో మాట్లాడారు. విచారణ జరిపి న్యాయం చేయాలని ఆయన సూచించారు.

# స్పందనకు వచ్చిన అర్జీలు సత్వరమే పరిష్కరించండి

## - గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ కిరణ్ కుమార్అర్జీదారుల సమస్యలు ఆలకిస్తున్న అర్జీదారుల సమస్యలను వెంట వెంటనే అధికారులతో సమీక్షిస్తూ అర్జీదారుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రారంభించిన స్పందన కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలపై ఆర్డీవో కిరణ్ కుమార్ కు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను ఆయన సావధానంగా ఆలకించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అర్జీదారులతో ఫోన్లో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నేరుగా మండల స్థాయి అధికారులతో మాట్లాడారు. తీసుకోవాల్సిన చర్యలపై ఆర్డిఓ అధికారులకు నిర్ధేశించారు. సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో అర్జీదారుల సంఖ్య తగ్గేలా చూడాలని, ఒకే సమస్యపై ప్రజలు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం రాకుండా చూడాలని ఆదేశించారు. -భూ సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టండి గూడూరు నియోజకవర్గంలోని ఆయ రెవెన్యూలో ప్రధానంగా భూసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. సమస్యలలో అధికశాతం భూ సంబంధిత సమస్యలే ఉంటున్నందున పరిష్కారానికి తగినచర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# గోదావరిఖనిలో అధ్వానమైన రోడ్లు ఆగమైతున్న

# జనం పట్టించుకోని ఎమ్మెల్యే

## బల్దియా అధికారులకు,

## స్థానిక ప్రజాప్రతినిధులకు పన్నులపై ఉన్న శ్రద్ధ, పనులపై లేదు



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) అస్తవ్యస్తమైన కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్ రోడ్లు డ్రైనేజీలు వెంటనే మరమ్మత్తులు నిర్వహించి ప్రధాన వీధులను సుందరంగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం కాంగ్రెస్ పార్టీనాయకులు లక్ష్మీనగర్ లోని ప్రధాన రహదారుల గుండా పాదయాత్రగా వెళ్లి, కళ్యాణ్ నగర్ కూడలిలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రధాన వ్యాపార కూడలి అయినటువంటి కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్ రోడ్లు ఇంత దారుణమైన పరిస్తితులలో ఉంటే, ఎమ్మెల్యే మేయర్ కమీషన్లకు కక్కుర్తిపడి కాంట్రాక్టర్లపై, అధికారులపై ఒత్తిడికి గురి చేస్తూ, గడిచిన ఆరు నెలల నుండి తాత్సారం చేస్తున్నారని, ఈ రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులకు రొడ్డేదో, కందకమేదో, మ్యాన్ హెూల్ ఏదో తెలియక, అనేక ప్రమాదాలు జరుతున్నా పాలకపక్షానికి దున్నపోతు మీద వానపడుతున్నట్టుందని,అదేవిధంగా అనారోగ్యంతో బాధపడేవారు ఈ రోడ్డు గుండా ఆటోలో కానీ, అంబులెన్స్ లో కానీ ప్రయాణిస్తూ హాస్పిటల్కి చేరే లోపునే తుది శ్వాస విడిచే ప్రమాదముందని, ప్రెగ్నెన్సీతో ఉన్న మహిళలకైతే మాత్రం డెలివరీ అయ్యే విధంగా ఈ రోడ్లు మారాయని వారు ఎద్దేవా చేశారు.ఇకనైనా వెంటనే పాలకవర్గం స్పందించి ఈ రోడ్లను సుందరంగా మరమ్మత్తులు చేయాలనీ లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మి నగర్, కళ్యాణ్ నగర్ అడ్డగుంటపల్లి లోని వివిధ వర్తక, వ్యాపార సంఘాలతో మాట్లాడి వారిని భాగస్వామ్యులుగా చేసి, ఒకరోజు పకడ్బందీగా లక్ష్మీనగర్ వ్యాపార దుకాణాలన్నింటినీ బంద్ చేసే కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను హెచ్చరించారు. 42వ డివిజన్ అధ్యక్షులు దశరదం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యాపారస్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మ ఒడికి ఆధార్ తప్పనిసరి

## - ప్రతి గిరిజన కుటుంబానికి ఆధార్ ఉండాలి

## డివిజన్లోని అధికారులు చొరవ చూపాలి

## - ఆర్డిఓ కిరణ్ కుమార్

నెల్లూరు బ్యూరో( ప్రశ్న న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి ఆధార్ కార్డు తప్పనిసరి అని అందరికీ ఆధార్ కార్డు ఉండేలా అధికారులు చొరవ చూపాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. అదే విధంగా ముఖ్యంగా గూడూర్ డివిజన్లోని అన్ని మండలాల పరిధిలో గ్రామాల్లో ఉండే గిరిజన కుటుంబాలకు ఆధార్ 100%ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గూడూరు ఆర్ డి ఓ కిరణ్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని తాసిల్దారులు ఎంపీడీవోలు, డిప్యూటీఈవో, ఎం ఈ ఓ ల తో ఆర్డీఓ కిరణ్ కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు పేదరికం అడ్డుకాకుడదనే లక్ష్యంతో అమ్మవడి పథకాన్ని రూపొందించారన్నారు. ఆధార్ కార్డు లేనందున గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులు అమ్మవడి అందక చదువులు మానేస్తున్నారాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యతోనే అభివృద్ధి అనే అంశాన్ని తీసుకొని ముందుకు పోతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశయాన్ని కి తూట్లు పొడచకుండా గ్రామస్థాయిలో ఆధార్ కార్డు లేని వారు గుర్తించి ఆధార్ కార్డు తీసుకునే విధంగా చైతన్య పరచాలని అధికారులను. ఆదేశించారు. ముఖ్యంగా మండల విద్యాశాఖ అధికారులు చొరవ చూపి పాఠశాల స్థాయిలోనే గుర్తించి గిరిజన కుటుంబాలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాలు అందే విధంగా ఆధార్ కార్డు తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు.

# పరిచయం లేని కొత్త వ్యక్తుల పట్ల

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - గూడూరు రెండవ పట్టణ సీఐ వెంకటేశ్వర రావు



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) గూడూరు ప్రజలు తమ ఇళ్ల వద్ద సంచరించే కొత్త వ్యక్తుల తో అప్రమత్తం గా వ్యవహరించాలని గూడూరు రెండవ పట్టణ సీఐ వెంకటేశ్వర రావు సూచించారు. కొందరు హైటెక్ మోసగాళ్లు ప్రభుత్వ సిబ్బంది గా ప్రజలకు మాయమాటలు చెప్పి ఇళ్లలోకి వచ్చి చోరీలకు, మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తమ దృష్టికి వచ్చిందన్నారు.రెండవ పట్టణ పరిధిలోని ప్రజలు అలాంటి మోసగాళ్ళ చేతిలో మోసపోకుండా పోలీస్ సిబ్బంది, సచివాలయ పోలీస్ సిబ్బంది ని అప్రమత్తం చేసి వివిధ ప్రాంతాలలో ప్రజలలో చైతన్యం కలిగిస్తున్నట్లు ఆయన తెలిపారు.సంక్షేమ పథకాలకు సంబంధించి వాలంటీర్ లు,గుర్తింపు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులతో మాత్రమే ప్రజలు సమాచారం పంచుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులను ఇళ్లలోకి రానివ్వడం ,వ్యక్తిగత సమాచారం తెలుపడం చేయవద్దన్నారు.ఏ ప్రాంతం లోనైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదం గా సంచరిస్తుంటే పోలీస్ వారికి సమాచారం అందించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

## అంజూయాదవ్‌పై చర్యలు తీసుకోండి..

### - శ్రీకాళహస్తి సీఐపై ఎస్పీకి పవన్ ఫిర్యాదు..



**తిరుపతి** జనసేన అధినేత పవన్‌కల్యాణ్ సోమవారం తిరుపతి చేరుకున్నారు. శ్రీకాళహస్తి సీఐ అంజూయాదవ్‌పై తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డికి ఆయన ఫిర్యాదు చేశారు..తొలుత గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంట చేరుకున్న ఆయన.. అక్కడి నుంచి తిరుపతికి వచ్చారు. జనసేన కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీగా ఎస్పీ కార్యాలయానికి చేరుకుని అక్కడ వినతిపత్రం అందజేశారు..ఇటీవల శ్రీకాళహస్తిలో జనసేన నాయకుడు కొట్టే సాయిపై సీఐ అంజూయాదవ్ చేయిచేసుకున్నారు. దీన్ని జనసైనికులు తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలోనే పవన్ తిరుపతి చేరుకుని జిల్లా ఎస్పీని కలిసి సీఐపై చర్యలు తీసుకోవాలని కోరారు..

## రామచంద్రపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరు శివాజీ ఆత్మహత్యాయత్నం

### - మంత్రి వేణు సమక్షంలో శివాజీ పై దాడి

**రామచంద్రాపురం** రామచంద్రపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరు శివాజీ ఆత్మహత్యాయత్నం చేసారు. చికిత్స కోసం శివాజీని రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్సమక్షంలో రామచంద్రపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కోలమూరు శివాజీపై దాడి జరిగింది. మచ్చుపల్లి లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ నూ మంత్రి వేణు అనుచరులు దాడి చేసారు. అదివారం వెంకటాయపాలెం లో జరిగిన రాజ్యసభ సభ్యుడు బోస్ తనయుడు సూర్య ప్రకాష్ ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్మన్ శివాజీ పాల్గొన్నారు. దాంతో వేణు వర్గం అగ్రహానికి గురయింది.

## రైతన్న సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

**వరంగల్** పాలకుర్తి మండల కేంద్రంలోని ముత్తారం రైతు వేదికల వద్ద రైతన్న సన్నాహాగా సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరాల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీ ది అని అన్నారు. రైతుబంధు పథకం, రైతు బిడ్డ కు ఇన్సూరెన్స్, కే సీ ఆర్ రైతుల మేలు కోరే మన ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు. సంవత్సరానికి మూడు సార్లు పంటలు పండే విధంగా చేసినా ఘనత బిఅర్ఎస్ పార్టీ దని అన్నారు. రైతే రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుస్కురీ శ్రీనివాస్ రావు, జిల్లా కోఆప్షన్ మెంబర్ యం డి మధర్, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పసూనూరి నవిన్ కూమార్,ఆయా గ్రామాల సర్పంచ్ లు భాస్కర్ రెడ్డి, ఇమ్మడి ప్రకాష్, ఇంద్ర రెడ్డి,బాలు నాయక్, దేవా నాయక్, ఎం పి టి సి లు , రైతులు మరియు మహిళలు ,బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా వారియర్స్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో ఉచిత విద్యుత్ తీర్మాన భేటీ

**ఖమ్మం** ఖమ్మం జిల్లా చింతకాని మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉచిత విద్యుత్ తీర్మాన సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయం గురించి తెలిసిన వారికి అయితే కరెంట్ ఎన్ని గంటలు ఉండాలని తెలిసుంటుంది. డైలాగులు చెప్పే వారికి ఏం తెలుసుకుందని ఘాటుగా విమర్శించారు. నేను రైతు బిడ్డని వ్యవసాయం చేశానని చెప్పుకునే రేవంత్ రెడ్డిని చూసి ఎద్దులు పారిపోతున్నాయి. వ్యవసాయం గురించి రైతుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అది తెలుసు కాబట్టే సీఎం కేసీఆర్ చెరువులను, ప్రాజెక్టులను ఏర్పాటు చేసి రైతులకు పెట్టుబడిగా రైతుబంధు ఇస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఆర్ఎస్ఎస్ ఎజెండాను రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క నిజమైన కాంగ్రెస్ ఆ లేదా అని అడుగుతున్నానని అన్నారు. రేవంత్ రెడ్డి అజెండా మోడీ అజెండా చంద్రబాబు అజెండా ఒక్కటేనని దూయబట్టారు. వ్యవసాయాన్ని దండగ నుంచి పండగ చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి విద్యుత్ పై మాట్లాడిన మాటలు రేపు కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టో పెడతారా అని డిమాండ్ చేసారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల** ధరణి కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు..ధరణి పోర్టల్ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ల సంబంధిత సమస్యలపై విధులు నిర్వహించడానికి నియమించిన కంప్యూటర్ ఆపరేటర్లు తమ సమస్యను పరిష్కరించాలని సోమవారం జగిత్యాల ధరణి టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలసి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతి పత్రాన్ని పూర్తిగా చదివి ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సంఘం జగిత్యాల అధ్యక్షులు చీటి అభిలాష్ రావు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నగనూరి హరీష్ ,కార్యవర్గ సభ్యులు, కంప్యూటర్ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు,వాతావరణ మార్పులపై అవగాహన

**మద్దికేర:**సీజనల్ వ్యాధులు మరియు వాతావరణ మార్పులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నగేష్ సూచించారు. సోమవారం రోజున స్థానిక హరిజనవాడ లోని సుంకులమ్మ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ విధానం సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,అతిసారా మరియు వాతావరణ మార్పులు మరియు వాటి పరిణామాలపై ప్రజలకు అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా మాట్లాడుతూ ప్రజలు భోజనం ముందు,మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని,నీళ్ళు వేడి చేసి చల్లార్చి తాగాలని,వేడి ఆహారం తీసుకోవాలని, దోమతెరలు వాడాలని,దోమకాటు ప్రమాదకరమని,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటి కుంటలను శుభ్రపరచుకోవాలని,తాగిపడేసిన కొబ్బరి బొండాలు,పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,మురుగునీటి డ్రైనేజీలలో పూడిక లేకుండా చూసుకోవాలని,ఆహార పదార్థాలపై మూతలు మూయడం ద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారించవచ్చని అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,పబ్లిక్ హెల్త్ అసిస్టెంట్ సరస్వతి, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,సూర్య నారాయణ,ప్రకాష్ రావు మరియు సచివాలయం హెల్త్ సెక్రటరీలు లక్ష్మి,ఆశా మరియు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108 అడుగుల శ్రీరాముడి విగ్రహం

**కర్నూలు :** కర్నూలు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయానికి నిత్యం వేల మంది భక్తులు వస్తుంటారు. ఆధ్యాత్మిక కేంద్రంగా పిలువబడే మంత్రాలయం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. ఈ క్షేత్రంలో ఎప్పటి కప్పుడు కొత్త కొత్త హంగులతో అభివృద్ధి చేస్తూ స్వామి వారికి నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు.అంతే కాకుండా స్వామి వారికీ గజవాహన, పల్లకి వంటి రకరకాల సేవలతో స్వామి వారికీ పూజలు చేస్తుంటారు. ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా మరో వైపు పర్యటక కేంద్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయం క్షేత్రంలో మరో విశిష్టత చేరబోతుంది. మంత్రాలయం ఆలయం సమీపంలో 10 ఎకరాల విస్తీరణంలో 108 అడుగుల శ్రీరాముడి విగ్రహం ఏర్పాటు కానుంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ విగ్రహం కోసం దాదాపుగా 250 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు.కర్నూలు జిల్లాలో వేదభూమి అయిన రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్న మఠం మంత్రాలయం ఒకవైపు ఆధ్యాత్మిక కేంద్రంగా, మరో వైపు పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయం క్షేత్రంలో 108 అడుగుల ఎత్తయిన శ్రీరాముడి కాంస్య విగ్రహం ఏర్పాటు కానుంది. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి ఆధ్వర్యంలో జై శ్రీరామ ఫౌండేషన్ దీనికోసం చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు.మంత్రాలయంలో ఎమ్మిగనూరు రోడ్డు వైపున ఉన్న మఠానికి చెందిన 10 ఎకరాల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే మంత్రాలయంలో శ్రీరాముడి నమూనా విగ్రహాన్ని ప్రతిష్టించి చండీయాగం చేశారు. విగ్రహం, ఆలయ నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఈ నెల 18న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ వర్చువల్గా ప్రారంభించేందుకు అంగీకరించినట్లు జై శ్రీరామ్ ఫౌండేషన్ నిర్వాహకులు ఎంపీ శ్రీధర్, కె. రాములు తెలిపారు.మొత్తం రూ.250 కోట్లతో కాంస్య విగ్రహం, చుట్టూ తొమ్మిది ఆలయాలను నిర్మించనున్నట్లు చెప్పారు. కాంస్య విగ్రహాన్ని ఢిల్లీలో తయారు చేస్తున్నారని, అది పూర్తి కావడానికి మరో ఎనిమిది నెలలు సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## సినిమా స్టోరీ చెప్పిన స్వర్ణలత

**విశాఖపట్టణం :** విశాఖలో నోట్ల మార్పిడి వ్యవహారంలో ఏ4 నిందితురాలిగా ఉన్న సీఐ స్వర్ణలత ఒక్కరోజు కస్టడీ ముగిసింది. ఆమెను గురువారం ఉదయం జైలు నుంచి తీసుకొచ్చి ఎంవీపీకాలనీ పోలీసుస్టేషన్‌లో ప్రశ్నించారు.. అనంతరం శుక్రవారం ఉదయం ఆమెను కేజీహెచ్‌కు తరలించి, వైద్య పరీక్షలు చేసి తిరిగి జైలుకు తరలించారు. కస్టడీ విచారణలో స్వర్ణలత సంచలన విషయాలు వెలుగలోకి వచ్చాయి. మోసం చేయాలన్న కుట్రలో భాగంగానే రూ.2వేల నోట్ల మార్పిడి డ్రామా ఆడినట్లు తెలుస్తోంది. రిటైర్డ్ నేవీ ఉద్యోగులు స్వర్ణలత ముఠా ఆలోచనలు ముందే పసిగట్టినట్లు సమాచారం. రూ.12లక్షలు ఒక బ్యాగ్ లోను.. మిగిలిన డబ్బులు డిక్కీలో స్టెప్నీ టైర్ కింద ఉంచారు.స్వర్ణలత సినిమా స్టోరీలు చెప్పి విచారణ అధికారులను మభ్య పెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున కోట్ల రూపాయలు నోట్లు మార్పిడికి సిద్ధంగా గ్యాంగ్ చెప్పారట. నేవీ ఉద్యోగులు 90 లక్షలు తెచ్చిన మాట నిజమే కానీ రూ. కోటి తాము తీసుకుని వెళ్ళలేదని చెప్పారు. రూ.2వేల నోట్ల మార్పిడి దందాను విచారణ అధికారులు ఎదుట అంగీకరించినట్లు తెలుస్తోంది. సినిమాలపై ఆసక్తి ఉండటమే కొంపముంచిందని స్వర్ణలత కన్నీళ్లు పెట్టుకున్నట్లు తెలిసింది. షూటింగ్‌లోనే ఏ-1 సూరి ద్వారా మరో పెద్ద వ్యక్తి పరిచయమైనట్లు విచారణలో ఆమె చెప్పారట.ఏ1 సూరి, కానిస్టేబుల్, హోంగార్డు ఒత్తిడితోనే నేరానికి సిద్ధపడినట్టు సీఐ స్వర్ణలత అంగీకరించారట. కేవలం తాను డబ్బుకు ఆశపడి మాత్రమే తప్పు చేసినట్లుగా చెప్పినట్లు తెలుస్తోంది. అంతేకాదు భార్య జైలులో ఉన్న సరే.. సీఐ స్వర్ణలత భర్త అమెరికా నుంచి ఇండియాకి రాలేదని చెబుతున్నారు. ఆమె భర్త అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. విశాఖలో చదువుతున్న స్వర్ణలత కుమారుడు కూడా ఇప్పటి వరకు ఆమెను చూడటానికి రాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందంటున్నారు.రూ.2వేల నోట్ల మార్పిడి పేరుతో రిటైర్ నేవి ఉద్యోగుల్ని బెదిరించి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపై సీఐ స్వర్ణలత, మరో ముగ్గుర్ని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సంచలన విషయాలు బయటకొచ్చాయి. స్వర్ణలత ముఠా ఆలోచనలు ముందే పసిగట్టిన రిటైర్డ్ నేవీ ఉద్యోగులు.. రూ.12 లక్షలు ఒక బ్యాగ్ లోను.. మిగిలిన నగదు డిక్కీలో స్టెఫీన్ టైర్ కింద ఉంచారని తేల్చారు.. అయితే, విచారణ సమయంలో సినిమా స్టోరీలు చెప్పి అధికారులను మభ్య పెట్టే ప్రయత్నం స్వర్ణలత చేస్తున్నారట.. కానీ, డిపార్ట్‌మెంట్‌లో పని చేశారు కనుక మర్యాదగా అడుగుతున్నాం.. నిజాలు చెప్పండని సీనియర్ ఆఫీసర్ క్లాస్ తీసుకున్నాడట.అయితే, స్వర్ణలత అండ్ గ్యాంగ్ వెల్లడించిన సమాచారంతో షాక్ అయ్యారు విచారణ అధికారులు.. పెద్ద ఎత్తున నోట్లు మార్పిడికి సిద్ధంగా ఉన్నట్టు నమ్మించే ప్రయత్నం చేసిన గ్యాంగ్.. నేవీ ఉద్యోగులు 90 లక్షలు తెచ్చిన మాట నిజమే.. కానీ, కోటి రూపాయలు తాము తీసుకుని వెళ్ళలేదని వెల్లడించింది.. కాల్ డేటా ఆధారంగా నిందితులు ఇచ్చిన సమాచారం నిర్ధారించుకుంది విచారణ బృందం.. ఇక, రెండు వేల నోట్ల మార్పిడి పేరుతో దందాను విచారణ అధికారులు ఎదుట అంగీకరించింది ముఠా.. ఓ రాజకీయ నాయకుడు ప్రమేయంపై అనుమానం తలెత్తడంతో నివృత్తి చేసుకున్నారు పోలీసులు.. అయితే, సినిమాల మోజే కొంప ముంచిందని విచారణ సమయంలో కన్నీళ్లు పెట్టుకున్నారట సీఐ స్వర్ణలత.. షూటింగ్ లోనే ఏ-1 సూరి పరిచయం అయినట్టు చెప్పిన రిజర్వ్ ఇన్‌స్పెక్టర్.. ఏ1 సూరి, కానిస్టేబుల్, హోంగార్డు ఒత్తిడితోనే నేరానికి సిద్ధపడినట్టు తెలిపారట.. అంతా సూరిబాబే చేశాడు.. నా పాత్ర నామమాత్రమే అని చెప్పారట.. అసలు విషయం దాటవేస్తూ.. తన కెరీర్ పాడైపోయిందంటూ కన్నీరు పెట్టుకున్నారట స్వర్ణలత.. అయితే, సీజ్ చేసిన ఫోన్‌లోని డేటాతో తన వ్యక్తిగత జీవితం ముడిపడి ఉందని ఆమె ప్రాధేయపడ్డారట.. ఇక, డీసీపీ పర్యవేక్షణలో 24 గంటలు దర్యాప్తు కొనసాగింది.

స్వర్ణలత అభ్యర్ధనలు అధికారులు పట్టించుకోలేదు.. జాలిపడితే మా జీవితాలు కాలిపోతాయని కఠినంగా చెప్పారట ఉన్నతాధికారులు.సీఐకు సినిమాలంటే పిచ్చి.. ఈ క్రమంలోనే ఓ సినిమాలో ఆమె నటిస్తున్నట్లు వార్తలొచ్చాయి. స్వర్ణలత డ్యాన్స్ చేసిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. ఆ సినిమాలో హీరోయిన్ అంటూ వార్తలురాగా.. డైరెక్టర్ క్లారిటీ ఇచ్చారు.విశాఖ సీఐ స్వర్ణలత కేసులో 'సినిమా' ట్విస్టులుసీఐ స్వర్ణలత తమ సినిమా 'ఏపీ 31'లో హీరోయిన్ కాదని దర్శకుడు కేవీఆర్ తెలిపారు. తమ సినిమాలో సీఐ ఓ అతిథి పాత్రలో మాత్రమే ఆమె నటించారన్నారు. ఈ మూవీలో ఆమె పెట్టుబడులు పెడుతున్నారన్న ప్రచారం అవాస్తవమని.. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న స్వర్ణలత డ్యాన్స్ వీడియోలు తమ సినిమాలోవి కాదని చెప్పారు. తాము తీస్తున్న మూవీలో బిగ్‌బాస్ ఫేమ్ లహరి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు కేవీఆర్ తెలిపారు. తమ చిత్రంపై సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేయడం సరికాదన్నారు

## అను టెక్స్ వారి బోనాల జాతర

### మల్కాజిగిరి, సాయి నగర్ లో ఘనంగా అనుటెక్స్ టెక్స్టైల్ అండ్ గోల్డ్ షాప్స్ యాజమాన్యంతో బోనాలు సెలబ్రేషన్స్ బోనాల జాతర సందడి రాత్రి వరకు ఎంతో ఘనంగా జరిగింది






మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) బోనాల జాతరతో ప్రజలు ఎంతో ఉత్సాహంగా సంతోషంగా ఉన్నారని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు, సామజిక సేవకుడు మైనంపల్లి రోహిత్, అలాగే కార్పోరేటర్ రాము యాదవ్,మేకల సునీత (141 డివిజన్ గౌతమ్ నగర్ కార్పరేటర్)కార్పోరేటర్ ప్రేమ్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరై ప్రజలతో సందడి చేశారు. టెక్స్టైల్ రంగంలో రారాజుగా వెలుగుతున్న 40 ఏళ్ల పై బడిన చరిత్ర కలిగిన అను టెక్స్ షాపింగ్ మాల్స్ యాజమాన్యం తో ఈరోజు బోనాలు సెలబ్రేషన్స్ సాయినగర్ మల్కాజిగిరి నందు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అను టెక్స్ నందు "శారీస్, గోల్డ్ , కిడ్స్ ,లేడీస్ వేర్ , రెడీ మేడ్ , మెన్స్ వేర్ ఇలా అన్ని ఒకే షాప్ లో అందుబాటులో ఉంటాయి. అనుటెక్స్ షాప్స్ మల్కాజిగిరి , కొత్త పేట , ఎస్.రావు.నగర్ , బొడుప్పల్ నందు కలవని తెలిపారు. అలాగే అను టెక్స్ వారి అను జ్యూయ్యేలర్స్ మల్కాజ్ గిరి , ఏ.ఎస్.రావు నగర్ లో కలవు. ప్రతి ఏటా ఎంతో విశిష్టంగా జరిపే ఈ షాప్స్ యాజమాన్యం ఈ ఏడాది కూడా రంగ రంగ వైభవంగా ఈ బోనాలు సెలబ్రేషన్స్ ముఖ్య అతిథులు సమక్షంలో సంతోషంగా నిర్వహించారు. ఈ కార్యమానికి పోలీసులు ఎంతగానో సహకరించినందుకు అను టెక్స్ యాజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

## భారత రాజ్యాంగ సంపూర్ణ విశిష్టతను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

### - నేడు సూరారంలో దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక భారీ బహిరంగ సభ



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) భారతదేశ రాజ్యాంగం యొక్క సంపూర్ణ విశిష్టతను, విలువలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. సోమవారం సూరారం లోని బీమా గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం యొక్క సంపూర్ణ విశిష్టతను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో గల పాఠశాలల్లో ఆయా భాషలలో 6 నుండి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాల్లో చేర్చి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన పెంపొందించే విధంగా రూపొందించాలన్నారు. తద్వారా భారతదేశం మంచి పురోగతిని సాధిస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిత్య పూలమాల కార్యక్రమం నేటితో 100 రోజులకు చేరుకుందని, ఈ నేపథ్యంలో సూరారం లోని బీమా గార్డెన్ లో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరవుతున్నారని, కావున కవులు, కళాకారులు, మేధావులు దళిత ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో జై భీమ్ మహాసేన మన హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర కార్యదర్శి మంచిటి ఆంజనేయులు, ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన అధ్యక్షులు అవిజే జేమ్స్, దళిత సంఘాల ఐక్యవేదిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చైర్మన్ గట్టు అశోక్, దళిత హక్కుల సంఘం అధ్యక్షులు ఏసురత్నం, మద్దెల సత్యనారాయణ, ఏడుకొండలు, ప్రభుదాస్, శ్రీనివాస్, అనిల్, మేకల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# 2024 ఎన్నికలకు సమాయత్తం

పార్టీ మరోసారి వారిని అక్కున చేర్చుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే మంగళవారం ఢిల్లీలో ఎన్డీఏ కూటమి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అయితే ఈ ఎన్డీఏ కూటమి భేటీకి 38 పార్టీలు హాజరవుతాయని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ఇంకా ఏడాదిలోపే సమయం ఉండటంతో విపక్షాల వ్యూహాలను బద్దలు కొట్టేలా పక్కా ప్రణాళికను బీజేపీ రచిస్తోంది. ఒకవైపు గత 9 ఏళ్లుగా నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు, తీసుకున్న నిర్ణయాలు సహా వివిధ అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమాలను దేశవ్యాప్తంగా బీజేపీ ప్రచారం చేస్తూనే ఉంది. మరోవైపు.. పొత్తులు, ఎన్డీఏ కూటమిని విస్తరించడం, ప్రతిపక్ష పార్టీలతో పాటు కొత్త పార్టీలను కూడా ఎన్డీఏలోకి ఆహ్వానించడం, గతంలో ఎన్డీఏలో ఉండి తర్వాత బయటికి వెళ్లిన వారిని కూడా మళ్లీ చేర్చుకోవడం వంటి రాజకీయ వ్యూహాలకు కూడా పదును పెడుతూనే ఉంది. ఇటీవలి కాలంలో ఎన్డీఏ కూటమి విస్తృతమవుతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెల్లడించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలు, తీసుకున్న సానుకూల నిర్ణయాలతో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని నడ్డా వ్యాఖ్యానించారు. ఎన్డీఏలో తిరిగి చేరుతున్నట్లు సుహెల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ అధినేత ఓపీ రాజ్‌భర్ ప్రకటించారు. 2019 లో ఎన్డీఏ నుంచి బయటికి వచ్చిన తర్వాత ఉత్తర్‌ప్రదేశ్‌లోని తూర్పు ప్రాంతంలో ఓబీసీ ఓటర్లలో ప్రభావం చూపగలిగే సత్తా రాజ్‌భర్‌కు ఉండటంతో ఆయనను ఎన్డీఏలోకి తిరిగి చేర్చుకుంటున్నారు. అయితే 2019 తర్వాత బీజేపీని బహిరంగంగా విమర్శించే వారిలో రాజ్‌భర్ ఉండేవారు. ఇక బిహార్‌లోని ఓబీసీ నాయకుడు, లోక్ జనశక్తి పార్టీలో చీలిక తెచ్చిన చిరాగ్ పాశ్వాన్‌ను కూడా ఢిల్లీలో జరిగే ఎన్డీఏ సమావేశానికి జేపీ నడ్డా ఆహ్వానించారు. కేంద్ర మాజీ మంత్రి, దివంగత రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడే ఈ చిరాగా పాశ్వాన్. ఆంధ్రప్రదేశ్ నుంచి జనసేన పార్టీకి కూడా ఈ ఎన్డీఏ సమావేశంలో హాజరు కావాలని పవన్ కల్యాణ్‌కు ఆహ్వానం అందింది.

# ఆదాయం ఆర్జించే శాఖలపై సమీక్ష

తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. విభాగాల వారీగా రెవెన్యూ వసూళ్ల పని తీరును ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకూ 91 శాతం లక్ష్యం చేరిన జీఎస్టీ (కాంపెన్‌సేషన్ కాకుండా) పన్నుల వసూళ్లు, జరిగినట్లు ముఖ్యమంత్రి జగన్ కు అధికారులు నివేదికను సమర్పించారు. జూన్ వరకూ రూ. 7,653.15 కోట్ల జీఎస్టీ పన్నుల వసూళ్లు అయ్యాయని, గత ఏడాదిలో ఇదే సమయానికి 23.74 శాతం జీఎస్టీ వసూళ్ల పెరుగుదల కనిపించిందని అధికారులు వెల్లడించారు.

## మద్యం అమ్మకాలు

గతంతో పోలిస్తే మద్యం అమ్మకాలు తగ్గాయని, అదే సమయంలో ఆదాయం పెరిగిందని ఎక్సైజ్ శాఖ అధికారులు సీఎంకు వెల్లడించారు. 2018%--%19తో పోలిస్తే మద్యం అమ్మకాలు తగ్గాయని, 2018%--%19లో లిక్కర్ అమ్మకాలు 384.36 లక్షల కేసులు కాగా, 2022%--%23లో 335.98 లక్షల కేసులు, 2018%--%19లో బీరు అమ్మకాలు 277.16 లక్షల కేసులు కాగా, 2022%--%23లో 116.76 లక్షల కేసులు విక్రయాలు జరిగినట్లు వెల్లడించారు. 2018%--%19 ఏప్రిల్, మే, జూన్ నెలలతో పోల్చిచూస్తే, 2023%--%24లో ఏప్రిల్, మే, జూన్ నెలలో బీరు అమ్మకాల్లో మైనస్ 56.51 శాతంగా నమెదయ్యిందని, లిక్కర్ అమ్మకాల్లో మైనస్ 5.28 శాతంగా ఉందని అధికారులు వెల్లడించారు.

## నాటు సారా కట్టడికి చర్యలు తీసుకోండి

నాటుసారా తయారీ చేస్తున్న కుటుంబాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తయారీదారులకు ప్రత్యామ్నాయ జీవోనోపాధి మార్గాలు చూపాలని సూచించారు. ఆయా కుటుంబాలకు పునరావాస కార్యక్రమాల కింద రూ.16.17 కోట్లు ఇప్పటికే సర్కార్ ఖర్చు చేసిందన్న విషయాలను కూడ ముఖ్యమంత్రికి అధికారులు వెల్లడించారు. పునరావాస కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ఆయా గ్రామాల్లో నాటుసారా తయారు చేస్తున్న వారిలో చైతన్యం కలిగించాలని జగన్ స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను సమర్ధవంతంగా అమలయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉందని అన్నారు.

## పెరిగిన రిజిస్ట్రేషన్ ఆదాయం

గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం పెరిగిందని ఈసందర్భంగా అదికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ఏడాది ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి జులై 15 వరకూ రూ. 2291.97 కోట్లు, కాగా ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రూ. 2793.7 కోట్లు ఆదాయం వచ్చిందని నివేదికలో స్పష్టం చేశారు. రీ సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభం అయ్యాయని, అయితే వాటిని మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. 5 వేల రిజిస్ట్రేషన్ సేవలు గ్రామ సచివాలయాల్లో జరిగాయని, ఈ తరహా విధానాలను మరింతగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. వీటి ద్వారా రూ. 8.03 కోట్ల ఆదాయం వచ్చిందని సర్కార్ లెక్కలు చెబుతున్నాయి. గనులు %--% ఖనిజాల శాఖ నుంచి గడచిన మూడేళ్లలో 32 శాతం సీఏజీఆర్ సాధ్యమైందని , 2018%--%19లో శాఖ నుంచి ఆదాయం రూ. 1,950 కోట్లు వస్తే, 2022%--%23 నాటికి రూ. 4,756 కోట్లు వచ్చిందని ప్రభుత్వం లెక్కలు చెబుతున్నాయి. 2724 మైనింగ్ లీజుల్లో, 1555 చోట్ల తిరిగి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన చోట్ల కూడా పనులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు. ఏపీఎండీసీ ఆర్థిక పని తీరు గణనీయంగా మెరుగు పడిందని, 2020%--%21లో ఏపీఎండీసీ ఆదాయం కేవలం రూ.502 కోట్లు కాగా, 22%--%23లో రూ.1806 కోట్లకు పెరిగిన ఆదాయం, పెరిగిందని వెల్లడించారు. 2023%--%24 నాటికి రూ.4వేల కోట్లకు ఏపీ ఎండీసీ ఆదాయం చేరుతుందని అంచనా వేసినట్లు అధికారులు చెబుతున్నారు. మంగంపేట బైరటీస్, సులియారీ బొగ్గుగనుల నుంచి భారీగా ఆదాయం ఆర్జిస్తున్న ఏపీఎండీసీ, సులియారీ నుంచి ఈ ఏడాది 5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి చర్యలు చేపట్టామని వివరించారు.

## అప్పటికి ఇప్పటికి తేడా అదే

గతంలో గనులు, ఖనిజాలు శాఖ, ఏపీఎండీసీ నుంచి వచ్చే ఆదాయాలుకు, ఈ ప్రభుత్వం వచ్చాక వస్తున్న ఆదాయాల్లో భారీ వ్యత్యాసం ఉందని లెక్కలు చెబుతున్నాయని, ముఖ్యమంత్రి జగన్ అన్నారు. గతంలో ఆదాయాల పరంగా ఉన్న లీకేజీలను అరికట్టడంతో పాటు, పారదర్శక విధానాలు, సంస్కరణలతో సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. రవాణా రంగంలో సంస్కరణల పై దృష్టి పెట్టాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాల పై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలో అమలు చేయాల్సిన అవసరంస ఉందని, వాహనాల పై పన్నుల విషయంలో కొత్త విధానాలను అన్వేషించాలని అన్నారు.

# కేసీఆర్‌పై కంప్లైంట్

అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఆ మాటను నెరవేర్చలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా ఆ తర్వాత 2016లో ఓసారి 2022లో ఓసారి భద్రాచలంలో పర్యటించిన సీఎం కేసీఆర్ భద్రాచలానికి అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పోదెం మీరయ్య కంప్లైంట్ చేచ్చారు. చివరిసారిగా కేసీఆర్ వచ్చినప్పుడు ఇచ్చిన హామీకి నేటికి సరిగ్గా ఏడాది అని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. ఇచ్చిన హామీలను గాలికివదిలేసి మోసం చేసిన కేసీఆర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ పోదెం వీరయ్య కోరారు. భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చి ఏళ్లు గడుస్తున్న దాని ఊసు కూడా ఎత్తట్లేదని ఫిర్యాదులో ఎమ్మెల్యే పేర్కొన్నారు. దాంతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా కట్టించలేదని ఆరోపించారు. "గతేడాది ఇదే రోజున అంటే జులై 17, 2022న వరదల నేపథ్యంలో సీఎం కేసీఆర్ భద్రాచలంలో పర్యటించారు. ఆ సమయంలో గోదావరి వరద నేపథ్యంలో భద్రాచలం వద్ద కరకట్ట నిర్మాణం కోసం రూ.1000 కోట్లు విడుదల చేస్తామమి హామీ ఇచ్చారు. బాధితులకు మరోచోట డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఏడాదైనా కనీసం రూ.10 కూడా ఇవ్వలేదు" అంటూ వీరయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు.

# మరోసారి వైకాపా ప్రభుత్వమే

**అమరావతి** దేశ వ్యాప్తంగా అప్పుడే సార్వత్రిక ఎన్నికల సందడి నెలకొంది. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఘన విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని బీజేపీ కృత నిశ్చయంతో ఉంది. బీజేపీని గద్దె దింపాలనే పట్టుదలతో విపక్షాలు కలసికట్టుగా ముందుకు సాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు, రేపు బెంగళూరులో విపక్షాల నేతలు సమావేశమవుతున్నారు. మరోవైపు రేపు ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలతో బీజేపీ సమావేశాన్ని నిర్వహించబోతోంది. ఈ సమావేశానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ... ఢిల్లీలో 30 పార్టీలతో ఎన్డీయే సమావేశం, బెంగళూరులో 24 పార్టీలతో విపక్ష సమావేశం జరగబోతున్నాయని చెప్పారు. అయితే, ఈసారి ఢిల్లీ అధికారానికి మార్గం ఏపీ గుండానే వెళ్తుందని అన్నారు. కేంద్రంలో అధికారాన్ని చేపట్టాలంటే అది వైసీపీ మద్దతుతోనే సాధ్యమని చెప్పారు. ఏపీలో ప్రజల ఆశీర్వాదాలు కేవలం వైసీపీకి మాత్రమే ఉన్నాయని తెలిపారు.

# చల్లారని మణిపూర్

ఇంఫాల్ (ప్రశ్న న్యూస్) మణిపూర్ రాష్ట్రంలో హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. గత 70 రోజులుగా కొనసాగుతున్న అల్లర్లు ఇప్పట్లో సమసిపోయేలా కనిపించడం లేదు. తాజాగా, జరిగిన మహిళ హత్యకేసులో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. హత్యకు పాల్పడిన వారిలో ఐదుగురు మహిళలు ఉన్నారని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రెండు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని అధికారులు పేర్కొన్నారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని సావొంబంగ్ ప్రాంతంలో శనివారం సాయంత్రం ఓ మహిళను కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఈ హత్యలో ఎవర పాత్ర ఉన్నా తప్పక చర్యలు తీసుకుంటామని ఇంఫాల్ ఈస్ట్ ఎస్పీ స్పష్టం చేశారు. హత్యకు గురైన మహిళ మారింగ్ నాగా కమ్యూనిటీకి చెందినదని, నిందితుల్లో ముగ్గురిని ఆప్రాంతం నుంచి బహిష్కరించనున్నట్లు హికప్‌మాల్ గ్రామీణాభివృద్ధి కమిటీ తెలిపింది. కాగా, మహిళ హత్యకు వ్యతిరేకంగా నాగా అత్యున్నత కమిటీ యునైటెడ్ నాగా కౌన్సిల్ (యుఎన్‌సి) సోమవారం 12 గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని నాగాలు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన బంద్ 12 గంటలపాటు కొనసాగింది. పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. హత్యపై న్యాయ విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష విధించాలని యుఎన్‌సీ డిమాండ్ చేసింది. మే 3 నుంచి ఇప్పటివరకు 150 మందికి పైగా మరణించగా, వందలాది మంది గాయపడ్డారు. హింసాత్మక ఘటనలు జరుగుతున్న క్రమంలో రాష్ట్ర పోలీసులతోపాటు కేంద్ర బలగాలు కూడా భారీగా మోహరించి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నాయి.

# 31 మంది ఎంపీలు ఉండి వైసీపీ సాధించింది ఏమిటి.?

కొద్ది నెలల్లో ముగుస్తున్నా ఈ ప్రభుత్వం రాష్ట్ర హక్కులు కాపాడలేకపోయిందని దుయ్యబట్టారు. వైసీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి ఏం సాధించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా తీసుకొస్తానని ఊరూరా తిరిగి ఓట్లు వేయించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నాలుగేళ్లలో రాష్ట్రానికి కనీసం ఒక ప్రాజెక్టు గానీ, ఒక సంస్థను గానీ తీసుకొచ్చారా? అని చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. ఈ నెల 20వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో పార్టీ ఎంపీలు రామ్మోహన్ నాయుడు, గల్లా జయ్‌దేవ్, కేశినేని నాని, కనకమేడల రవీంద్ర కుమార్, మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్‌రావుతో హైదరాబాద్‌లో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించి ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పూర్తిగా గాడి తప్పిన శాంతిభద్రతలు, విధ్వంసకర పాలనపై పార్లమెంట్‌లో లేవనెత్తాలని ఎంపీలకు చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో పరిస్థితులపై స్వయంగా కేంద్ర మంత్రులే ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఇక్కడి పరిస్థితులను పార్లమెంటు వరకు తీసుకెళ్లాలన్నారు. అక్రమ కేసులు, దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాలపై జరుగుతున్న దాడులను పార్లమెంట్‌లో ప్రస్తావించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత కారణంగా తప్పుల మీద తప్పులు చేసి జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని ఎలా నాశనం చేసిందో కూడా పార్లమెంట్‌లో చర్చించాలని సూచించారు. పీపీఏ హెచ్చరికలు, కేంద్ర ప్రభుత్వ సూచనలు పక్కన పెట్టి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రివర్స్ నిర్ణయాల వల్ల పోలవరానికి జరిగిన నష్టాన్ని చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు. నదుల అనుసంధానం వల్ల జరిగే లబ్ధిని ప్రత్యేకంగా పార్లమెంటులో చర్చించాలన్నారు. టీడీపీ హయాంలో నదుల అనుసంధానంపై చేసిన ప్రయత్నాలు, వాటి వల్ల వచ్చే ఫలితాలను కూడా చర్చకు తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కూడా దేశంలో నదుల అనుసంధానంపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్‌లో రానున్న బిల్లులపై ఆయా సందర్భాలకు అనుగుణంగా పార్టీలో చర్చించి నిర్ణయాలు తీసుకుందామని ఎంపీలకు చంద్రబాబు సూచించారు.

# నేను రెడీ..నువ్వు రెడీనా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో పవర్ పాలిటిక్స్ మంటలు రేపుతున్నాయి. రాష్ట్రంలో 24 గంటల ఉచిత కరెంట్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ప్రధానంగా ఈ వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మంత్రి కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇవ్వట్లేదని మరోసాని ఉద్ఘాటించిన రేవంత్ రెడ్డి.. ఈ విషయాన్ని ఎక్కడైనా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్‌ను సింగిల్ ఫేజ్‌గా ఇస్తున్నట్లు ట్రాన్స్ కో సీఎండీ ప్రభాకర్ రావు గతంలోనే చెప్పినట్టు రేవంత్ గుర్తు చేశారు. రైతులకు త్రీ ఫేజ్ కరెంట్‌పై నియంత్రణ పాటిస్తున్నట్టు 8 నుంచి 10 గంటలే ఇస్తున్నామని స్వయంగా అధికారులే చెప్పినట్టు తెలిపారు. ట్రాన్స్ కో లాగ్‌బుక్స్ ప్రకారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ విషయాన్ని నిరూపించారని చెప్పుకొచ్చారు. సాగు కోసం ఎవరూ సింగిల్ ఫేజ్ మోటార్లు వాడరని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంపై మాట్లాడేందుకు ప్రజావేదిక వద్ద చర్చకు రావాలని బీఆర్ఎస్ నేతలు విసిరిన ఛాలెంజ్‌ను స్వీకరిస్తున్నానన్న రేవంత్ రెడ్డి.. ఎక్కడికి రావాలో మంత్రి కేటీఆర్ చెప్పాలని రేవంత్ అన్నారు. గజ్వేల్, చింతమడక, సిద్దిపేట, సిరిసిల్ల ఎక్కడికైనా సరే వచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని రేవంత్ స్పష్టం చేశారు. మరోవైపు విద్యుత్ కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 16 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా అందులో 8 వేల కోట్లు రూపాయలను బీఆర్ఎస్ నేతలే అప్పనంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఎక్కువ గంటలు కరెంట్ ఇస్తున్నట్టు చూపించి కేసీఆర్ కుటుంబం కోట్లకు కోట్లు దోచుకుంటుందని చెప్పినట్టు స్పష్టం చేశారు. కేంద్రం తక్కువ ధరకే విద్యుత్ అమ్ముతానంటే కేసీఆర్ కొనటం లేదని చెప్పుకొచ్చారు. ఛత్తీస్‌గఢ్ నుంచి జరిగిన విద్యుత్ కొనుగోళ్లలో కూడా కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని రేవంత్ ఆరోపించారు.

# ముగిసిన విపక్ష నేతల సమావేశం

బెంగళూరు (ప్రశ్న న్యూస్)కర్ణాటక రాజధాని బెంగళూరులో జాతీయ విపక్ష నేతల సమావేశం ముగిసింది. ఈ సాయంత్రం ప్రారంభమైన సమావేశం 2 గంటల పాటు సాగింది. విపక్ష నేతలు ఈ కీలక భేటీలో వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా బీజేపీని ఎదుర్కోవడంపై సమాలోచనలు చేశారు. జాతీయ రాజకీయాలు, 2024 ఎన్నికల అంశాలు, పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, బీహార్ సీఎం నితీశ్ కుమార్, ఝూర?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఉత్తరప్రదేశ్ విపక్ష నేత అఖిలేశ్ యాదవ్, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్, వామపక్ష నేతలు సీతారం ఏచూరి, డి.రాజా, కర్ణాటక కాంగ్రెస్ చీఫ్, డిప్యూటీసీఎం డీకే శివకుమార్, జమ్మూ కశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాగా, సమావేశ అజెండాకు ఉన్న ప్రాధాన్యత నేపథ్యంలో, విపక్ష నేతలు రేపు మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. నేటి సమావేశానికి శరద్ పవార్ కూడా హాజరవుతారని ఎన్సీపీ వర్గాలు వెల్లడించాయి.

# వణికిస్తున్న వైరల్ ఫీవర్లు

సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరాలకు సంబంధించిన కేసులు పెద్ద ఎత్తున నమోదవుతున్నాయి. అందూలోనూ డెంగీ, మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. గడిచిన నెల రోజుల్లోనే తెలంగాణ వ్యాప్తంగా సుమారు 2 లక్షల మంది జ్వరాల బారిన పడినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన వేళ వాతావరణం మారడంతో పాటు చిన్న చినుకు పడితే చిత్తడి చిత్తడయ్యే వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ కూడా సరిగ్గా లేకపోవడం వల్ల దోమల బెడద పెరిగిపోయింది. ఫలితంగా పల్లె, పట్టణం అనే తేడా లేకుండా చాలా మంది జనాలు జ్వరాల బారిన పడుతున్నారు. ఇప్పటికే అడపాదడపా వానలు కురుస్తుండటం, వాతావరణ కూడా మారిపోవటంతో.. సీజనల్ వ్యాధులు ఊపందుకున్నాయి. రోగులు ఆస్పత్రులకు క్యూలు కడుతున్నారు.

అందులో హైదరాబాద్ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు. నగరంలోని ఫీవర్ ఆస్పత్రి, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్‌తో పాటు బస్తీ దవాఖానాలు రోగులతో నిండిపోతున్నాయి. అటు జిల్లాల్లోని ఆస్పత్రులకు కూడా రోగుల సంఖ్య పెరిగింది. ఓపీకి వచ్చే వారిలో సగం మందికి పైగా సీజనల్ వ్యాధుల వాళ్లే ఉంటుండటం గమనార్హం. రాష్ట్రంలో ప్రభుత్వం వేసిన అంచనాలకు మించి జ్వరాలు, డెంగీ, మలేరియా కేసులున్నట్లు వైద్యులు చెబుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధులు ప్రబలుతున్న వేళ అన్ని జాగ్రత్త తీసుకోవాలని సూచిస్తున్నారు.

వేడి వేడి ఆహారం తీసుకోవటం పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవటం, నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవటం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు. ఓవైపు ఆస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుంటే మరోవైపు పలు చోట్ల వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. చాలాచోట్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యులు రావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దానికి నిదర్శనమే మొన్న జగిత్యాలలో మంత్రి హరీశ్ రావు ఇన్స్పెక్షన్‌లో వైద్యులు డ్యూటీల్లో లేకపోవటం.

## రాజకీయ కుమ్ములాటలకు
# అతీతంగా వ్యవహరించండి

(డీఈఆర్సీ) ఛైర్పర్సన్ పేరును సీఎం, లెఫ్టినెంట్ గవర్నర్ కలిసి కూర్చుని నిర్ణయం తీసుకోవాలని కోర్టు పేర్కొంది. వారు రాజ్యాంగ బద్ధమైన అధికారులని, వారు గొడవలకు అతీతంగా ఎదగాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఈ వ్యవహారంలోకి తాము జోక్యం చేయదల్చుకోలేదని, ఇద్దరు రాజ్యాంగాధికారులు ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. "వారిద్దరూ (ఎల్జీ, ముఖ్యమంత్రి) కలిసి కూర్చొని అవసరమైన పనులు చేయాలి" అని కోర్టు పేర్కొంది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, సీఎం కేజ్రీవాల్ ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. దీనిపై ఏ విషయాన్నీ జూలై 20వ తేదీ గురువారంలోగా కోర్టుకు తెలియజేయాలని ఆదేశించింది. జస్టిస్ ఉమేష్ కుమార్ ను డీఈఆర్ సీ ఛైర్ పర్సన్ గా నియమించడం నగరంలోని ఆప్ ప్రభుత్వానికి, కేంద్రానికి మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తిని డీఈఆర్సీ చీఫ్ గా కేంద్రం నియమించడాన్ని సవాలు చేస్తూ ఢిల్లీ ప్రభుత్వం దాఖలు పిటిషన్ దాఖలు చేసింది. కాగా దేశ రాజధానిలో పరిపాలనా సేవలను ఎవరు నియంత్రించాలనే అంశంపై ఢిల్లీ ప్రభుత్వానికి, కేంద్రం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ కు మధ్య తలెత్తిన వివాదంలో సుప్రీంకోర్టు మే 11న తీర్పు వెలువరించింది. సర్వీసుల నిర్వహణలో బ్యూరోక్రాట్లపై ఢిల్లీ ప్రభుత్వానికి నియంత్రణ ఉండాలని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలో ఐఏఎస్, ఐఏఎస్ అధికారుల బదిలీ, పోస్టింగ్ కోసం అథారిటీని ఏర్పాటు చేసేందుకు వీలుగా కేంద్రం మే 19న ఆర్డినెన్స్ జారీ చేసింది, ఈ చర్యను ఢిల్లీ ప్రభుత్వం తప్పుపట్టింది. ఈ చర్య సేవల నియంత్రణపై సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించడమేనని ఆరోపించింది.

# కోత మిషన్‌లో అగ్ని ప్రమాదం

**ఒంగోలు** ప్రకాశం జిల్లా రాచర్ల మండలం చెర్లోపల్లి సమీపంలోని అమరావతి జాతీయ రహదారి పక్కన కోత మిషన్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన నిన్న జరిగింది సంఘటనలో రెండు లక్షల రూపాయలకు పైగా విలువచేసే కలప కాలిపోయింది. గుర్తుతెలియని వ్యక్తులు కలపకు నిప్పంటించడంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు కోత మిషన్ నిర్వాహకుడు తెలిపాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే చాలా మేరకు కలప కాలిపోయింది.

# డీజీపీ అపాయిట్ మెంట్ ఇవ్వడంలేదు

**విశాఖపట్నం** తనపై అనేక జుగుప్సాకరమైన రాతలు రాయిస్తోంది సీఎం జగన్ భార్య భార తియేనని, స్వయంగా సీఎం సలహాదా రు సజ్జల రామ కృష్ణారెడ్డి కుమారుడు సజ్జలు భార్గవ రెడ్డి సోషల్ మీడియా లో ఈ రాతలు రాయిస్తున్నారని తెలు గు మహిళా అధ్యక్షురాలు వంగలపూ డి అనిత ఆరోపించారు. విశాఖ టీడీపీ కార్యాలయంలో అనిత మాట్లాడు తూ.. చదువుకున్న దళిత ఆడబిడ్డ పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని తనకు అండగా నిలిచింది చంద్రబాబు అన్నారు. విమర్శించారు కదా అని.. ఇంట్లో కూర్చునే మనిషిని కాదని, పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. మేం అడిగే ప్రశ్నలకు వైసీపీ నేతలు జవాబు చెప్పడం లేదన్న అనిత.. టీడీపీ, ఇతర పార్టీల మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం ఎప్పట్నుంచి చేస్తారో చెప్పాల ని డిమాండ్ చేశారు. వైసీపీ అధికా రంలోకి వచ్చిన నాలుగేళ్లలో 4 వేల అత్యాచారాలు జరిగాయని.. న్యాయ స్థానాలు సుమోటోగా తీసుకుని దర్యాప్తునకు ఆదేశించాల్సిందిగా అనిత కోరారు. మహిళలపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య ప్రచారాన్ని రాష్ట్ర పోలీస్ డీజీపీని కలిసి ఫిర్యాదు చేద్దామంటే అపాయిం ట్మెంట్ ఇవ్వడం లేదని అనిత తెలిపారు.

# జనసేన నిరసన

**విశాఖపట్నం** విశాఖ జిల్లా పాత గాజువాక జంక్షన్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గాజువాక జనసేన పార్టీ అధ్యక్షుడు కోన తాతారావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థ పై మాట్లాడిన మాటలను వక్రీకరించి వైసిపి నాయకులు పవన్ పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పాత గాజువాక జంక్షన్లో సీఎం జగన్ ఫోటోను దగ్ధం చేసిన జనసైనికులు వాలంటీర్ వ్యవస్థ పై పవన్ వాఖ్యలను వక్రీకరించారు అంటూ రోడ్డుపై బైటయించారు జనసేన నాయకలు, కార్యకర్తలు.హాలో ఏపీ ... బైబై వైసీపీ అంటూ నినాదాలు చేసిన జనసైనికులు నాయకులు అనం తరం పవన్ ఫోటోకి పాలభిషేఖం చేసారు.

## దుర్గమ్మను దర్శించుకున్న
# మంత్రి కొప్పుల

**ఇంద్రకీలాద్రి** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ తరగతుల అభివృద్ధి, మైనారిటీ సంక్షేమం, వృద్ధ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబసభ్యులతో కలిసి సోమవారం శ్రీ అమ్మవారి దర్శనార్థం ఇంద్రకీలాద్రికి వచ్చారు. అయనకు ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, , కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసారు.

# పవన్ నాలుక కోస్తాం

**ఒంగోలు** వాలంటరీ వ్యవస్థను కామెంటరీ చేసిన పవన్ నాలుకను వెయ్యి సార్లు కోస్తామని, చీరేస్తామని ప్రకాశం జిల్లా సంతనూతలపాడు వైసీపీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు హెచ్చరించారు. వాలంటరీ వ్యవస్థకు సంబంధించి పవన్ మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కు తీసుకోవాలన్నారు. పవన్ తైతక్కలాడితే ఆ సినిమాలు చూసి హిట్ చేసిన ఆయన అభిమానులకు కూడా వాలంటరీ వ్యవస్ద ద్వారానే పథకాలు అందచేస్తున్నామని తెలుసుకోవాలన్నారు. వాలంటరీ వ్యవస్దను, సచివాలయాలను వద్దంటున్న పవన్ తిరిగి జన్మభూమి కమిటీలను తీసుకురావాలని కోరుకుంటున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హాయంలో జరిగిన దోపిడీలపై పవన్ కూడా నిలదీసి ధర్నాలు చేసిన విషయం నిజం కాదా అన్నారు.. గతంలో ఒక్క హామీని కూడా నెరవేర్చని చంద్రబాబు ఆడించిన విధంగా పవన్ ఎందుకు ఆడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు.

ఎందుకు చంద్రబాబును సీఎంను చేయాలని తపిస్తున్నారో పవన్ స్పష్టం చేయాలన్నారు. కోవిడ్ సమయంలో వాలంటీర్లు చేసిన సేవలు ఏపీ ప్రజలు మరచిపోరన్నారు.. వాలంటీర్లపై ఉమన్ హ్యూమన్ ట్రాఫికింగ్ ఆరోపణలు చేసిన పవన్ పై పోలీసులు కూడా సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు. 18 వేల మంది ఆడపిల్లలు మిస్ అయ్యారని స్టేట్మెంట్ ఇచ్చిన పవన్ వారి వివరాలు చెప్పాలని.. లేకుంటే వాలంటీర్లకు క్షమాపణలు చెప్పాలని ఆయన ఎమ్మెల్యే సుదాకర్ బాబు డిమాండ్ చేశారు.

# డీజీపీ అపాయిట్ మెంట్ ఇవ్వడంలేదు

**విశాఖపట్నం** తనపై అనేక జుగుప్సాకరమైన రాతలు రాయిస్తోంది సీఎం జగన్ భార్య భార తియేనని, స్వయంగా సీఎం సలహాదా రు సజ్జల రామ కృష్ణారెడ్డి కుమారుడు సజ్జలు భార్గవ రెడ్డి సోషల్ మీడియా లో ఈ రాతలు రాయిస్తున్నారని తెలు గు మహిళా అధ్యక్షురాలు వంగలపూ డి అనిత ఆరోపించారు.

విశాఖ టీడీపీ కార్యాలయంలో అనిత మాట్లాడు తూ.. చదువుకున్న దళిత ఆడబిడ్డ పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని తనకు అండగా నిలిచింది చంద్రబాబు అన్నారు. విమర్శించారు కదా అని.. ఇంట్లో కూర్చునే మనిషిని కాదని, పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. మేం అడిగే ప్రశ్నలకు వైసీపీ నేతలు జవాబు చెప్పడం లేదన్న అనిత.. టీడీపీ, ఇతర పార్టీల మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం ఎప్పట్నుంచి చేస్తారో చెప్పాల ని డిమాండ్ చేశారు.

వైసీపీ అధికా రంలోకి వచ్చిన నాలుగేళ్లలో 4 వేల అత్యాచారాలు జరిగాయని.. న్యాయ స్థానాలు సుమోటోగా తీసుకుని దర్యాప్తునకు ఆదేశించాల్సిందిగా అనిత కోరారు. మహిళలపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసభ్య ప్రచారాన్ని రాష్ట్ర పోలీస్ డీజీపీని కలిసి ఫిర్యాదు చేద్దామంటే అపాయిం ట్మెంట్ ఇవ్వడం లేదని అనిత తెలిపారు.



# డెలివరీ డేట్ కన్‌ఫర్మ్

'బిగ్‌బాస్'ఫేమ్ సయ్యద్ సొహైల్ రియాన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'మిస్టర్ ప్రెగ్నెంట్'. రూపా కొడవాయర్ కథానాయిక. శ్రీనివాస్ వింజనం పాటి దర్శకుడు. అప్పిరెడ్డి, రవీందర్ రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి నిర్మాతలు. ఈ చిత్రం ఆగస్టు 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు మాట్లాడుతూ 'తెలుగు తెరపై ఇదొక కొత్త తరహా ప్రయత్నం. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు తప్పకుండా నచ్చే చిత్రమిది. వైవిధ్యమైన సినిమాలకు ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో మా చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం పెరిగింది' అన్నారు. రాజా రవీంద్ర, అలీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: శ్రావణ్ భరద్వాజ్.

# యాక్షన్ మోడ్‌లో లేడీ సూపర్ స్టార్.. జవాన్ నుంచి నయనతార పోస్టర్ రిలీజ్



ఐదేళ్ల గ్యాప్ తర్వాత పఠాన్‌తో వీర లెవల్ కంబ్యాక్ ఇచ్చిన షారుఖ్.. ప్రస్తుతం అదే జోష్‌తో జవాన్‌తో ప్రేక్షకులు ముందుకు వస్తున్నాడు. పోస్టర్లు, గ్లింప్స్‌తో ఒక రకమైన క్యూరియాసిటీ పంచేసిన ఈ సినిమా.. ఇరవై నాలుగ్గంటల ముందు రిలీజైన ట్రైలర్‌తో ఊహించిన రేంజ్‌లో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. మునుపెన్నడూ షారుఖ్‌ను ఆ రేంజ్ యాక్షన్‌మోడ్‌లో చూడలేదని బాలీవుడ్ ట్రేడ్ వర్గాలే అంటున్నాయి. ఇక ఫ్యాన్స్ అయితే అట్లీ కనిపిస్తే పూజలు, పురస్కారాలు చేస్తారెమో అనిపిస్తుంది వాళ్ల సంబురాలు చూస్తుంటే. ట్రైలర్ చూస్తుంటే బీ,సీ సెంటర్‌లు మార్మోగిపోతాయని స్పష్టం అయిపోయింది. ఇక ఈ సినిమాలో లేడి సూపర్‌స్టార్ నయనతార ఫీమేల్ లీడ్ పోషిస్తుంది. ట్రైలర్‌లో నయన్‌ను ఒక్క షాట్‌లోనే చూపించినా.. ఆ షాట్ తాలుకూ ఇంపాక్ట్ బాగానే కనిపించింది. నయన్ ఫ్యాన్స్ ఒకింత కాస్త నిరాశలో ఉన్నా.. ఆమె పాత్ర వీర లెవల్లో ఉండబోతుందని ఆ ఒక్క షాట్‌తో స్పష్టమయిపోయింది. ఇక తాజాగా యాక్షన్ మోడ్‌లో ఉన్న నయనతార పిక్‌ను చిత్రబృందం రిలీజ్ చేసింది. చేతిలో గన్ పట్టుకుని అగ్రెసీవ్‌గా ఉన్న నయన్ పిక్ అదిరిపోయింది. రెడ్ చిల్లీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు కంప్లీట్ చేసుకునే పనిలో పడింది. హిందీతో పాటు పాన్ ఇండియా లెవల్లో ఈ సినిమా సెప్టెంబర్ 7న రిలీజ్ కానుంది. అనురుధ్ రవిచంద్రన్ స్వరాలు అందిస్తున్న ఈ సినిమాలో విజయ్ సేతుపతి ప్రతినాయకుడి పాత్ర పోషించాడు.

# బ్రో సినిమా రన్‌టైమ్ మరీ అంత తక్కువా?



సరిగ్గా పదకొండు రోజులకు ఈ పాటికి బ్రో సినిమాతో థియేటర్‌లు దద్దరిల్లిపోతుంటాయి. టాక్ ఎలా ఉన్నా పవన్ క్రేజ్‌తో తొలిరోజు హంగామా ఎలాగూ ఉంటుంది. ఒకవేళ పాజిటీవ్ టాక్ గనుక వచ్చిందంటే కోట్లు కొల్లగొట్టడం ఖాయం. ఇప్పటికే రిలీజైన టీజర్, పాటలు మెగా అభిమానుల్లో మాములు అంచనాలు క్రియేట్ చేయలేవు. పైగా మామా అల్లుళ్లు కలిసి తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటంతో అందరిలోనూ తిరుగులేని అంచనాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే చిత్రయూనిట్ కత్తెర పనులు కూడా పూర్తి చేసుకున్నట్లు సమాచారం. కాగా తాజాగా ఈ సినిమా నిడివి గురించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది. బ్రో సినిమాకు క్రిస్పీ రన్‌టైమ్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తుంది. ఇన్‌సైడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమా 2 గంటల 15 నిమిషాల రన్‌టైమ్‌తో ప్రదర్శితం కానుందట. నిజానికి ఇది సినిమాకు చాలా ప్లస్ అయ్యే అంశమే. ఎందుకంటే అదనంగా షోలు ప్లాన్ చేసుకోవటానికి, త్వరగా ప్రదర్శనలు పూర్తి చేసుకుని ఆడియన్స్ ఇంటికి వెళ్లిపోవడానికి అవకాశం ఉంటుంది. పైగా ఈ మధ్య ఆడియెన్స్ సైతం తక్కువ రన్‌టైమ్ ఉన్న సినిమాలవైపే ఎక్కువగా మొగ్గ చూపుతున్నారు. ఇక పవన్ ఎంట్రీ సినిమా స్టార్ట్ అయిన ఇరవై నిమిషాల తర్వాత ఉండబోతుందని ఇప్పటికే లీకైపోయింది. అంతేకాకుండా ఈ సినిమాలో దాదాపు 90 నిమిషాలు పవన్ కనిపించనున్నాడు. అంటే గంటన్నర సేపు పవన్ ఈ సినిమాలో కనిపించబోతున్నాడన్నమాట. నిజానికి ఒరిజినల్ వెర్షన్ సినిమాలో సముద్రఖని పాత్ర అంత సేపు ఉండదు. కానీ ఇక్కడ పవన్ క్రేజ్ దృష్ట్యా ఆయన పాత్రను పెంచినట్లు తెలుస్తుంది. ఫాంటసీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకు సముద్రఖని దర్శకత్వం వహించాడు. త్రివిక్రమ్ తెలుగు నేటివిటీకి తగ్గట్లు పలు మార్పులు చేర్పులు చేశాడు. ఇప్పటికే ఈ సినిమా బిజినెస్ వంద కోట్లు దాటిందని సమాచారం.

# ఆర్‌ఎక్స్100 సినిమాను మిస్ చేసుకున్న హీరోయిన్ ఎవరో తెలుసా?



గత పదేళ్లలో పెను సంచలనం సృష్టించిన సినిమాల్లో ఆర్‌ఎక్స్100 ఒకటి. కల్ట్ బొమ్మగా బాక్సాఫీస్ దగ్గర కోట్లు కుమ్మరించింది. డెబ్యూ సినిమాతోనే అజయ్ భూపతి అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర మాములు షాక్ కాదు. అప్పటికే ఓ అబ్బాయిని ప్రేమించి, పెళ్లికి కూడా సిద్ధమైన అమ్మాయి.. మధ్యలో శారీరక సుఖం కోసం ఇంకొక అబ్బాయిని లైన్లో పెట్టి, అతణ్ని వాడుకుని వదిలేయడం అనే కాన్సెప్ట్ ప్రేక్షకులకు మాములు షాక్ ఇవ్వలేదు. ఈ ట్విస్టే నిర్మాతల పాలిట కామధేనువులా కాసుల వర్షం కురిపించింది. ఇక దాదాపు యూత్ అంతా ఈ సినిమాకు బాగా కనెక్ట్ అయిపోయి బ్లాక్ బస్టర్ చేసి పెట్టారు. ఈ సినిమాతో పాయల్ పేరు ఒక్క సారిగా టాలీవుడ్‌లో మార్మోగిపోయింది. కామంతో, విరహవేదనతో రగిలిపోయే అమ్మాయి పాత్రలో జీవించేసింది. ఈ సినిమా సక్సెస్‌లో పాయల్ మేజర్ రోల్ పోషించింది అనడంలో అతిశయోక్తి లేదు. ఓ వైపు గ్లామర్‌తో కట్టిపడేస్తూనే.. మరో వైపు సినిమా చివర్లో నెగెటీవ్ షెడ్స్‌ను బయటకు తీసి ప్రేక్షకులను వెర్రెత్తిపోయేలా చేసింది. అయితే ముందుగా ఈ రోల్ కోసం అజయ్ భూపతి ముందుగా మరో హీరోయిన్‌ను అనుకున్నాడట. ఆమె మరోవరో కాదు ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమాతో ప్రేక్షకులను మెప్పించిన నందిత శ్వేత. అజయ్ ముందుగా ఈ క్యారెక్టర్ కోసం నందిత శ్వేతను అప్రోచ్ అయ్యాడట. కానీ క్యారెక్టర్ మరీ బోల్డ్‌గా ఉండటంతో నందిత రిజెక్ట్ చేసిందట. ఈ విషయాన్ని స్వయంగా నందిత శ్వేత చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నందిత శ్వేత నటించిన హిడింబ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో బ్యాక్ టు బ్యాక్ ప్రమోషన్‌లతో తెగ బిజీగా గడుపుతుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ అమ్మడు ఆర్‌ఎక్స్ 100 సినిమా గురించి చెప్పుకొచ్చింది. ఆర్‌ఎక్స్100 సినిమాలో హీరోయిన్ చాన్స్ మిస్ చేసుకున్నానని, పాయల్ ఆ సినిమాకు వంద శాతం న్యాయం చేసిందని ఈ బ్యూటీ చెప్పుకొచ్చింది.





# వివాదంలో చిక్కుకున్న సీనియర్ హీరోయిన్.. ఇంతకీ విషయం ఏమిటంటే?

సీనియర్ కథానాయిక కాజోల్ మరోమారు వివాదంలో చిక్కుకున్నారు. దేశ రాజకీయ నాయకుల్లో చదువురాని వారే ఎక్కువ మంది ఉన్నారంటూ కొద్ది రోజుల క్రితం ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. పలువురు రాజకీయ నేతలు కాజోల్ మాటలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. షారుఖ్‌ఖాన్ నటించిన 'పఠాన్' చిత్ర కలెక్షన్స్ గురించి కాజోల్ సరదాగా చేసిన తాజా వ్యాఖ్యలు దుమారాన్ని రేపుతున్నాయి.

వివరాల్లోకి వెళితే.. కాజోల్ నటించిన కోర్ట్‌రూమ్ డ్రామా వెబ్ సిరీస్ 'ది ట్రయల్' ఇటీవలే డిస్నీ హాట్‌స్టార్ ద్వారా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో షారుఖ్‌ఖాన్‌తో తన అనుబంధం గురించి మాట్లాడింది కాజోల్. ఆయన తనకు గొప్ప స్నేహితుడని చెప్పింది. ఒకవేళ షారుఖ్‌ఖాన్ మీకు ఎదురైతే ఆయన్ని మీరు ఏం అడుగుతారని ప్రశ్నించగా "పఠాన్' సినిమాకు వచ్చిన నిజమైన కలెక్షన్స్ ఎంతో చెప్పమంటాను' అంటూ సరదాగా సమాధానమిచ్చింది. అయితే కాజోల్ వ్యాఖ్యలు షారుఖ్‌ఖాన్ అభిమానులకు ఆగ్రహం తెప్పించాయి. 'పఠాన్' చిత్ర విజయాన్ని తక్కువ చేసేలా ఆమె మాట్లాడిందంటూ నెటిజన్లు కామెంట్స్ చేశారు. షారుఖ్‌ఖాన్-కాజోల్ పలు హిట్ చిత్రాల్లో నటించి సూపర్‌హిట్ జోడీగా పేరు తెచ్చుకున్నారు. వ్యక్తిగతంగా కూడా వీరిద్దరి మధ్య చక్కటి స్నేహసంబంధాలున్నాయి.

# విడాకుల కాన్సెప్ట్‌తో నాగచైతన్య నెక్ట్స్ మూవీ.. డైరెక్టర్ ఎవరంటే?

లవ్‌స్టోరీ తర్వాత నాగచైతన్యకు సాలిడ్ హిట్టే లేదు. సోగ్గాడే క్రేజ్‌తో బంగార్రాజు జస్ట్ బ్రేక్ ఈవెన్ మార్క్‌ను టచ్ చేసింది. ఇక ఆ తర్వాత వచ్చిన థాంక్యూ రెండో రోజే దుకాణం సర్దేసింది. మనం వంటి మర్చిపోలేని హిట్టిచ్చిన విక్రమ్ కే కుమార్ సైతం ఈ సారి నాగ చైతన్యను కాపాడలేకపోయాడు. గంపెడంత ఆశలు పెట్టుకున్న లాల్ సింగ్ చద్దా బాలీవుడ్ హిస్టరీలోనే అతిపెద్ద డిజాస్టర్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ దెబ్బతో చైతన్య బాలీవుడ్ వైపు చూడటమే మానేశాడు. ఇక వెంకట్ ప్రభు వంటి కమర్షియల్ దర్శకుడిని నమ్ముకున్నా.. కస్టడీ రూపంలో తేరుకోలేని దెబ్బ పడింది. ప్రస్తుతం నాగచైతన్య ఓ భారీ హిట్టు కోసం ఎదురు చూస్తున్నాడు.

ఈ క్రమంలో చందూ ముండేటితో ఓ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు సంతకం చేశాడు. సవ్యసాచి వంటి అల్ట్రా డిజాస్టర్ ఇచ్చినా.. చందూపై ఉన్న నమ్మకంతో ఈ సారి మరో చాన్స్ ఇచ్చాడు. మత్స్యకారుల బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా రేపో మాపో సెట్స్ మీదకు వెళ్లనుంది. గీతా ఆర్ట్స్ సంస్థ ఈ సినిమా కోసం ఎంత ఖర్చు పెట్టడానికైనా రెడీగా ఉందని ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ సినిమా తర్వాత నాగచైతన్య మరో ప్రేమకథ చేయబోతున్నట్లు తెలుస్తుంది. సామజవరగమనతో ఊహించిన హిట్టు సాధించిన రామ్ అబ్బరాజు ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నాడట. ఇటీవలే రామ్ అబ్బరాజు, చైతన్యని కలిసి ఒక లైన్ చెప్పాడట. విడాకుల చుట్టూ తిరిగే వెరైటీ పాయింట్‌తో ఈ సినిమా కథ ఉంటుందని ఇన్ సైడ్ టాక్. ఇదే కథకు రామ్ అబ్బరాజు తన స్టైల్ ఆఫ్ కామెడీని దట్టించనున్నాడట. మొత్తానికి ఆద్యంతం నవ్వించే స్క్రిప్ట్‌ను వండే పనిలో ఉన్నాడట. ఇందులో నిజమెంతుందో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# తెలంగాణ రాష్ట్రమా లేక
# మందుబాబుల రాష్ట్రమా.?

- మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వానికి సోయలేదా.?
- మద్యం అమ్మకాలపైనే ప్రభుత్వం ఆధారపడి ఉన్నదా.?
- బోనాల పండుగ రోజు మద్యం షాపులు తెరిచి ఉండడం ఏమిటి.?
- ఎక్సైజ్ అధికారుల అతి ఉత్సాహమా.? పాలకుల నిర్లక్ష్యమా.?
- మైనర్లు కూడా మద్యం తాగి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతున్నారా.?
- ఎక్సైజ్ శాఖ పాలన అధ్వానంగా మారిందా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం సాధించాక ఉద్యోగ ఉపాధి అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది అమరులు ప్రాణ త్యాగాలు చేసి సాధించిన తెలంగాణ రాష్ట్రం తొమ్మిది సంవత్సరాల్లో సాధించింది ఏమీ లేదని అన్ని వర్గాల వారికి లింగ బేధం లేకుండా మద్యం తాగించడమే ధ్యేయంగా పనిచేస్తుందా.? తాగడం ఊగడం తప్ప అభివృద్ధిలో సాధించింది ఏమీ లేదని రాష్ట్రం రోజురోజుకు అప్పుల పాలవుతున్న మిలుగు రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న మనం ఈరోజు అప్పుల రాష్ట్రంగా అభివృద్ధి చేసుకున్నామా.? చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా ఏరులై పారుతున్న ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు అనధికారికంగా నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు, రాష్ట్ర పోలీసులు చూసి చూడనట్టు ప్రభుత్వానికి ఆదాయ మార్గంగా మందుబాబులనే ఎంచుకున్నారా.? హైదరాబాద్ సికింద్రాబాద్ బోనాల ఉత్సవాల సందర్భంగా మద్యం దుకాణాలు రెండు రోజులు సెలవు ప్రభుత్వం సెలవు ప్రకటించేది. కానీ ఈ సంవత్సరము ప్రభుత్వం సెలవు ప్రకటించిన కొన్ని మద్యం షాపులు బంద్ పాటించలేదు. మద్యం షాప్ ముందు రెండు రోజులు మద్యం షాపులు బంద్ ప్రభుత్వం ప్రకటించిన కొన్ని షాపుల ముందు బందుకు సంబంధించి బ్యానర్లు పెట్టుకొని కూడా షాపులు దర్జాగా ఓపెన్ చేసి అధిక ధరలకు విచ్చలవిడిగా మందు అమ్ముకున్నారు. బోనాల పండుగకు అమ్మడం చూస్తుంటే ప్రభుత్వం ఏ స్థాయిలో మద్యాన్ని రాష్ట్రంలో ఏరులై పారిస్తుందో అర్థమవుతుందని ప్రజలు వాపోతున్నారు. మైనర్లు కూడా ఇస్తా రాజ్యాంగ మద్యం సేవించడం జరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఈ బోనాల పండుగ సందర్భంగా మద్యం షాపులు తెరిచి ఉండడంతో యువకులు తప్ప తాగి ఘర్షణలు జరిగిన సంఘటనలు కత్తిపోట్ల జరిగిన సంఘటనను హైదరాబాద్ బోనాల సందర్భంగా చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం కఠిన నియమ నిబంధనలు పాటించకుండా ప్రజలకు మద్యం తాగిపించి ఆదాయం సంపాదించడమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రతిపక్ష నాయకులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయమే తప్ప ప్రజల ఆరోగ్యం, బాగోలు అవసరం లేదా అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు, వైన్సులు నిర్వహిస్తూ విచ్చలవిడిగా మధ్యాన్ని అమ్ముతున్న ఎక్సైజ్ పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మద్యం తాగి రోగాల బారిన పడుతున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ప్రభుత్వానికి మద్యం అమ్మితే తప్ప ప్రభుత్వ పాలన సాగదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల డబ్బుతో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు జీతాలు తీసుకుంటుండే నిరుద్యోగులకు మాత్రం ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వడానికి కూడా వెనకాడుతుందంటే నిరుద్యోగులపైన ఎంత ప్రేమ ఉందో ఇట్టే అర్థమవుతుందని ఎమ్మెల్యేలకు ప్రతినెల జీతాలు సకాలంలో అందుతున్న రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల జీతాలు ఏ సమయంలో వస్తున్నాయో కూడా తెలియని పరిస్థితి. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారంటే దీనికి కారణం తెలంగాణ ప్రభుత్వం కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన మద్యం అమ్మకాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మద్యం ఏరులై పారక తప్పదని ప్రభుత్వానికి మద్యం అమ్మకాలే ముఖ్యం అనుకుంటే ప్రతి కాలనీలో మద్యం షాపులు ఓపెన్ చేసి వారికి కావలసిన ఆదాయాన్ని వాళ్లు సంపాదించుకుంటే బాగుంటుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా మద్యం అమ్మకాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



# ఉద్యమ నాయకులకు బీఆర్ఎస్ పార్టీలో
# అసెంబ్లీ టికెట్లు లేవా.?

- అమరవీరుల కుటుంబాలకు అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వరా.? - తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాల అభివృద్ధి అవసరం లేదా.?
- అమరవీరుల త్యాగాలు పట్టించుకోని బీఆర్ఎస్ పార్టీ - మోతే శోభన్ రెడ్డికి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్టుకు ఇంత దోబూచులాటనా.?
- తెలంగాణ ఏర్పాటును అడ్డుకున్న వాళ్లుకె నా అన్ని పదవులు, మంత్రులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజలు మారిపోయారు వాళ్లకు అమరవీరులు గుర్తు లేరు వాళ్ళ త్యాగాలు అసలే గుర్తులేదు. వాళ్లని ఎప్పుడో ఒకప్పుడు ఓట్ల కోసం గుర్తు చేసుకుంటున్నారు మన నాయకులు ఎందుకోసమంటే సీటు పదిలంగా ఉండాలి కదా.తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఉద్యమకారులు కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు ఆత్మ బలిదానాలు చేసుకున్న భారాస పార్టీ ఉద్యమకారులకు అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వదా.? బలిదానాలకే ఉద్యమకారులా.? ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అయ్యే అవకాశం ఉద్యమకారుల కుటుంబాలకు అవకాశం లేదా.? ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ జెండా మోసినోళ్లకు కాకుండా ఉద్యమ ద్రోహులకు పార్టీలో కీలక పదవులు ఇచ్చారు ఇస్తున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తెలంగాణ ఉద్యమంలో అమరుడైన మోతె రామ్ రెడ్డి కుటుంబంలో రాష్ట్ర టి టి యు సి అధ్యక్షుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్తూ పార్టీ ఏది ఇచ్చిన ముందుండి కార్యక్రమాలను విజయవంతం చేసే మోతే శోభన్ ఉప్పల్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నాడని ప్రచారం జరుగుతోంది.

## ఉప్పల్ నియోజకవర్గం బిఎల్ఆర్ కు ఫిక్స్..

ఎన్నికల సమయంలో పార్టీలో చేరి అధిష్టాన ఆదేశాలను సాధించి 2014 లో ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ భేతి సుభాష్ రెడ్డికి అధిష్టానం ప్రకటించిన బండారి లక్ష్మారెడ్డి తన అనుచరులతో ప్రచారంలో దూసుకెళ్లి అభ్యర్థి విజయానికి దోహదపడ్డాడు.

2014లోనే అధిష్టానం బండారి లక్ష్మారెడ్డి కి టికెట్టు అధిష్టానం ప్రకటించాలని అనుకున్నా ఉద్యమ నాయకుడిగా భేతి సుభాష్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వడం జరిగింది. తదనంతరం పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఆ కార్యక్రమంలో పాల్గొని ప్రజల మధ్య ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ఉప్పల్ ప్రజలకు నేనున్నాననే ఒక బలాన్ని ఆయన అందించారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో తప్పనిసరిగా అధిష్టానం బండారి లక్ష్మారెడ్డికి టికెట్ ఇవ్వాలని ఉప్పల్ నియోజకవర్గం ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు.

## ఉప్పల్ ఫుల్ సికింద్రాబాద్ నిల్..

బీఆర్ఎస్ పార్టీ తరఫునుండి ఉప్పల్ నియోజకవర్గం కోసం నాయకులు ఫుల్ అయిపోయినారు. ఇప్పుడు మాత్రం ఖాళీ ఉంది కేవలం సికింద్రాబాద్ నియోజక వర్గం మాత్రమే. బీఆర్ఎస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే అయినా పద్మారావు గౌడ్ కు కాకుండా ఈసారి ఇతరులకు కేటాయించాలని పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల నుండి గట్టి స్వరం వినిపిస్తోంది.



మరి మోతే శోభన్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం టికెట్ పై ఆశలు పెట్టుకోవడం చూస్తుంటే ఉప్పల్ నియోజకవర్గం ఫుల్ కావడం పై ఆశలు అడియాసలు లాగానే కనిపిస్తున్నాయని సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ కార్పొరేటర్ గా గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ మేయర్ గా తన సతీమణి మోతే శ్రీలత రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఎప్పటినుండో కార్మికులకు, పార్టీ నాయకులకు తాను అండదండగా ఉంటూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో తనకంటూ బలాన్ని పెంచుకున్నాడని గతంలో సికింద్రాబాద్ నియోజకవర్గము నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యే గా మోతే శోభన్ రెడ్డికి టికెట్ కేటాయించారు. అయితే తనకు ఇంకా చాలా వయసు ఉందని భవిష్యత్తులో మంచి పదవులు ఇస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ మోతే కు సర్ది చెప్పి అప్పుడు ఎమ్మెల్యేగా పద్మారావు గౌడ్ కు అవకాశం ఇచ్చారు. ప్రస్తుత శాసనసభ ఉపసభాపతి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మూడుసార్లు ఎమ్మెల్యే పదవితో పాటు మంత్రిగా, ఉపసభాపతిగా పదవులను అనుభవించారు కానీ మొదటిసారి మోతే శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో తార్నాకలోని ఐఐసిటి వద్ద జెండా ఎగరవేసిన కెసిఆర్ మాత్రం మోతే శోభన్ రెడ్డికి పార్టీ టికెట్ ఇప్పటివరకు ఇవ్వకుండా అన్యాయం చేశారన్న ప్రచారం జరిగింది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో తప్పనిసరిగా పోటీచేయాలని మోతే శోభన్ రెడ్డి అభిమానులు, నాయకులు, సికింద్రాబాద్ నియోజకవర్గ కార్యకర్తలు ఇప్పటికే కార్యక్రమాలు మొదలుపెట్టి అధిష్టానం పై ఒత్తిడి తెస్తున్న మరి శోభన్ రెడ్డి మనసులో ఏముందో.? ఉద్యమ నాయకుడు తన తమ్ముడు మోతే రామ్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబంగా పార్టీకి సేవ అందిస్తున్న శోభన్ రెడ్డికి ఎమ్మెల్యే అవకాశం రాకపోవడం చాలా బాధాకరమని ఈసారి తప్పనిసరిగా శోభన్ రెడ్డికి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని కార్యకర్తలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు. పద్మారావు గౌడు కు మూడుసార్లు అవకాశం ఇచ్చారు. కాబట్టి ఈసారైనా మోతే శోభన్ రెడ్డికి సికింద్రాబాద్ అసెంబ్లీ టికెట్ కేటాయించి ప్రాణ త్యాగం చేసిన మోతే రామ్ రెడ్డి ఆశయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చాలని ఆశిద్దాం.

# వాట్సప్ గొడవ రోడ్డు మీదకు వచ్చింది

- రెండు పార్టీల మధ్య కొట్లాటకు దారితీసింది
- పార్టీల పేరుతో ఊర్లో చిచ్చు పెడితే చెప్పులతో కొడతామన్న గ్రామ పెద్దలు



ప్రశ్న న్యూస్ (ఎల్లారెడ్డిపేట) చత్రపతి శివాజీ విగ్రహం ప్రధాన కూడలి వద్ద భారీ సంఖ్యలో యువకులు, గ్రామస్తులు గుమ్మిగూడారు. అంతలోకి అక్కడికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్త వచ్చి నేనే గ్రూప్ లో పెట్టాను. ఏం చేస్తారు అంటూ అక్కడికి రావడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వెంకటాపూర్ గ్రామంలో వాట్సాప్ గ్రూప్ లో జరిగిన సంభాషణ కాస్త ఘర్షణకు దారి తీసింది. అంతలోపే అక్కడికి చేరుకున్న గ్రామ పెద్దలు పార్టీల పేరుతో ఊర్లో చిచ్చులు పెడితే చెప్పులతో కోడుతామని ఘాటుగా చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిపై, అవినీతిపై ప్రశ్నించే వాడెవడు లేడు కానీ, చిల్లర లొల్లిలు చేస్తారు. మరోసారి ఇలాంటి వాట్సప్ లొల్లీలు రోడ్డుమీదికి తెస్తే, బడితే పూజ తప్పదని ఘాటుగా హెచ్చరించారు. అనుకున్నదొకటి అయింది ఒకటి అంటూ ఎక్కడి వారు అక్కడ మెల్లగా జారుకున్నారు. పని పాట లేని కొంతమంది పరిస్థితి ఇలా ఉంది పార్టీల పేరుతో కాలక్షేపం తప్ప గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్న చిత్తశుద్ధి ఒకరికి లేక పాయె. ఏ పార్టీతో ఏముంది ప్రజల సమస్యలు ఎక్కడివి అక్కడే వెక్కిరిస్తుంటే

# కత్తులతో పోడుచుకున్న
# మైనర్లు

- బోనాల జాతరలో మద్యం మత్తులో వీరంగం
- ఓయూ పి యస్ పరిదిలో ఘటన



**తార్నాక (ప్రశ్న న్యూస్)** బోనాల జాతరలో మద్యం మత్తులో మైనర్లు వీరంగం సృష్టించారు. ఓయూ ఇన్సిపెక్టర్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం. తార్నాక , లాలాపేట , మెట్టుగూడ ప్రాంతాలకు చెందిన కొంత మంది మైనర్లు అదివారం రాత్రి తార్నాక స్ట్రీట్ నెంబర్ 11 లో ఫలహారబండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు . పోతరాజులతో కలిసి నృత్యాలు చేస్తున్న క్రమంలో తోపులాట జరిగింది . ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న మైనర్లు కత్తులతో పొడుచుకున్నారు . ఇందులో ముగ్గురికి గాయాలయ్యాయి . లాలాపేటకు చెందిన ఓ మైనర్కు తీవ్రగాయాలతో గాంధీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు . ఈ ఘటనలో ఐదుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్నట్లు ఇన్సిపెక్టర్ తెలిపారు . వారిపై 307 సెక్షన్తో పాటు ఆర్మ్స్ యాక్ట్ క్రింద పలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు . సంఘటన జరిగిన ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డుల ఆధారంగా మరి కొందరిని అదుపులోకి తీసుకుంటామన్నారు . ప్రస్తుతం అరెస్టిన వారిని జువైనల్ హెూంకు తరలించినున్నట్లు తెలిపారు. మైనర్లు మద్యం మత్తులో ఉన్నందున ఇంకా పూర్తి స్థాయిలో దర్యాప్తు జరుగుతుందని తెలిపారు.

## మాట మీద నిలబడే దమ్ముంటే
# కేసీఆర్ ఆ పని చేసి చూపించాలి

- షర్మిల ఘాటు వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** తెలంగాణలో రైతు రుణమాఫీపై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. రైతు రుణమాఫీపై దొర గారిది పూటకో మాట, రోజుకో వేషం అని సీఎం కేసీఆర్ పై సెటైర్లు వేశారు. నమ్మి ఓటేస్తే రుణమాఫీ పథకానికే పంగనామాలు పెట్టి, రైతులకు ఎగనామం పెట్టిన మోసగాడు కేసీఆర్ అంటూ మండిపడ్డారు. అన్నం పెట్టే రైతన్నకు 'డీ ఫాల్టర్' ముద్ర వేసిన పాపం కేసీఆర్ దే అన్నారు. లక్ష మాఫీకి 4 ఏళ్లుగా లక్ష మాటలు చెప్పిండే తప్ప లక్ష్యం మాత్రం నెరవేర్చులే అని షర్మిల అన్నారు. మాట మీద నిలబడే దమ్ము కేసీఆర్ కు ఉంటే, తక్షణం 31లక్షల మంది రైతులకు లక్ష లోపు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నూరైనా సరే మాట ఇస్తే తల నరుక్కుంటం అంటూ రుణమాఫీపై చేసిన వాగ్దానాలు బూడిదలో పోసిన పన్నీరు అయ్యాయన్నారు. 4 ఏళ్లు గడిచినా దొర గడప దాటలే. రైతులకు రుణాలు మాఫీ కాలేదన్నారు. బూటకపు హామీని నమ్మి కేసీఆర్ కు ఓటేసిన పాపానికి అన్నదాతలు బ్యాంకుల దగ్గర దోషిలా నిలబడ్డారని, నోటీసుల మీద నోటీసులు అందుకుంటున్నారని ఆరోపించారు. అన్నం పెట్టే రైతన్నకు "డీ ఫాల్టర్" అనే ముద్ర వేసిన పాపం కేసీఆర్ కే దక్కిందన్నారు. రుణాలు చెల్లించాలని బ్యాంకర్లు రైతుల ఇండ్ల మీద పడుతున్నారని గుర్తుచేశారు.

**6 వేల కోట్లకే 60 కష్టాలు.. కాళేశ్వరానికి లక్షకోట్లు ఎక్కడివి?**

రైతులు రుణమాఫీ చేయాలని కోరితే, సీఎం కేసీఆర్ 6 వేల కోట్లకే 60 కష్టాలు చెబుతున్నారని.. అయితే కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షకోట్లు ఎక్కడివి? అని షర్మిల ప్రశ్నించారు. రైతు బంధు పైసలను రుణాల బాకీ వడ్డీల కింద జమ చేసుకుంటున్నా, రైతుల 20 లక్షల అకౌంట్లను ఫ్రీజ్ చేసినా కేసీఆర్ కు కనీసం చీమ కుట్టినట్లైనా లేదని ఆరోపించారు. రైతుల కోసం డబ్బులుండవు కానీ కమిషన్ల కోసం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల నిధులు మాత్రం సమకూరుతాయంటూ సీఎం కేసీఆర్ పై షర్మిల సెటైర్లు వేశారు.రాష్ట్రం కోసం రూ.5 కోట్ల కోట్లు అప్పు తెచ్చినం అంటున్నారు. అప్పు తెచ్చిన 5 లక్షల కోట్లు ఎక్కడ పోయినయ్ ?. మీ విలాసాలకు, కొత్త భవనాలకు వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ ను ప్రశ్నించారు. ప్రభుత్వం 35 వేల ఎకరాలు అమ్మింది, మరి ఆ సొమ్ము ఎక్కడికి పోయింది. కరోనా కష్టకాలంలోనూ బీఆర్ఎస్ పార్టీ అకౌంట్లో 12 వందల కోట్లు ఎలా వచ్చాయని నిలదీశారు. ప్రజల కోసం డబ్బులుండవు గానీ, దేశ రాజకీయాలకు ఫండింగ్ చేసేంత సొమ్ము కేసీఆర్ దగ్గర ఉంటుందని ఎద్దేవా చేశారు. దీన్నే బంగారు తెలంగాణ అంటారని చెప్పారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో గుంజుకోవడమే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ బీఆర్ఎస్ పార్టీ కొత్త నినాదంపై షర్మిల కామెంట్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588